PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 166 | విజయవాడ, ఆదివారం 21 జనవరి 2024 | 6 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 21 January 2024 | Rs

కేరళపై ఇంత నిర్లక్ష్యమా?

- కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టిన ప్రజానీకం
- లక్షలాది మందితో 651 కిలోమీటర్ల మానవహారం

లోపలి పేజీలో..



నేడు లెనిన్ శత వర్ధంతి

ప్రత్యేక వ్యాసం 4వ పేజీలో

రేపు 'జగనన్నకు చెబుదాం'

• కోటి సంతకాలతో రాజధానికి అంగన్‌వాడీలు • మూడు సంఘాల పిలుపు

సుబ్బరావమ్మను దీక్షా శిబిరం వద్ద అరెస్టు చేస్తున్న పోలీసులు

సమస్యలు పరిష్కరించాలని కోటి సంతకాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విజ్ఞప్తి చేయడానికి అంగన్‌వాడీలు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు సోమవారం (22వ తేది) 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో సంతకాలు సేకరించిన అంగన్‌వాడీలు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో రాజధానికి తరలిరానున్నారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర అధ్యక్షులు జి బేబీరాణి, ఎపి ప్రగతిశీల అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు అనుబంధం) నాయకులు జ్యోతి, ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి అనుబంధం) నాయకులు లక్ష్మి తదితరులు మీడియాకు తెలిపారు. రోజుల తరబడి సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మొండివైఖరి అవలంబించడంతో తమ డిమాండ్లకు మద్దతుగా కోటి సంతకాలు సేకరించాలని అంగన్‌వాడీలు నిర్ణయించిన సంగతి తెలిసిందే.

ఈ కారక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విశేష స్పందన లభించింది. అనేకచోట్ల ప్రజానీకం అంగన్‌వాడీలు నిర్వహిస్తున్న దీక్షా శిబిరాల వద్దకు వచ్చి స్వచ్ఛందంగా సంతకాలు చేశారు. మరోవైపు ఆన్‌లైన్‌లోనూ సంతకాల సేకరణ కొనసాగింది.

కోటి సంతకాలు పూర్తయిన తరువాత ముఖ్యమంత్రికి వాటిని అందచేస్తామని గతంలోనే అంగన్‌వాడీ సంఘాలు ప్రకటించాయి. ప్రజానీకంనుండి వచ్చిన అనూహ్య స్పందనతో అనుకున్నదానికన్నా త్వరగానే సంతకాల సేకరణ పూర్తయింది. దీంతో వాటిని, సిఎంకు అందించడానికి అంగన్‌వాడీలు తరలివస్తున్నారు.



చొరవ చూపండి

అంగన్‌వాడీల సమ్మెపై సిఎస్‌ను కోరిన వామపక్షాలు 2

సుబ్బరావమ్మ, గజలక్ష్మి అరెస్ట్

• ఆస్పత్రికి తరలింపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సమస్యల పరిష్కారం కోసం నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్న ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ, సంఘం ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు గజలక్ష్మిని పోలీసులు దీక్షా శిబిరంలోనే బలవంతంగా అరెస్ట్ చేశారు. అంతకుముందు వారిని పరీక్షించిన వైద్యులు వారి సుగర్‌లెవల్స్ తగ్గుతున్నట్లు చెప్పారు. కె.సుబ్బరావమ్మ సుగర్‌లెవల్ 54కు, గజలక్ష్మికి 63కు పడిపోయాయి. ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని దీక్షను విరమించాలంటూ పోలీసు అధికారులు చేసిన సూచనను వారు తిరస్కరించారు. ప్రభుత్వం స్పందించేంతవరకు నిరవధిక దీక్షను కొనసాగిస్తామని స్పష్టం చేశారు దీంతో శనివారం సాయంత్రం ఆరుగంటల నుండి ధర్నాచౌక్‌లోని దీక్షా శిబిరం వద్ద పోలీసులు మోహరించారు. అరెస్టు చేస్తారనే మిగతా 5లో

రెండు దేశాల ఏర్పాటే శాశ్వత పరిష్కారం

గాజా సంక్షోభంపై అలీనోద్యమ సమావేశాల్లో జై శంకర్

సమావేశంలో మాట్లాడుతున్న జై శంకర్

కంపాలా : గాజాలో ప్రస్తుతం కొనసాగుతున్న హింసాకాండను చూస్తుంటే అక్కడి సంక్షోభానికి సుస్థిరమైన, శాశ్వతమైన పరిష్కారాన్ని కనుగొనాల్సిన అవసరం వుందని భారత విదేశాంగ మంత్రి జై శంకర్ అభిప్రాయపడ్డారు. ఉగాండా రాజధాని కంపాలాలో జరుగుతున్న నామ్ సదస్సులో ఆయన శనివారం మాట్లాడారు. గాజాలోని హింస, ఘర్షణలు పశ్చిమాసియాలోని ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న ఊచకోతపై నామ్ సదస్సులో తీవ్ర విమర్శలు వెల్లువెత్తిన తరుణంలో జై శంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ప్రస్తుతం గాజాలో నెలకొన్న పరిస్థితులు ఎలా వున్నాయో మనందరికీ తెలుసు, ఆ మానవతా సంక్షోభాన్ని పరిష్కరించేందు కు అరకొర చర్యలు సరిపోవు, అక్కడి బాధితులకు తక్షణమే ఉపశమనం కలిగించగల శాశ్వత పరిష్కారం అవసరమని' జై శంకర్ స్పష్టం చేశారు. తీవ్రవాదం, బందీలుగా నిర్బంధించడం కూడా ఎంత మాత్రమూ ఆమోదయోగ్యం కాదని మనం స్పష్టం చేయాల్సి వుందన్నారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌లోని సంక్షోభాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. ఆధునిక కాలంలో ఎక్కడ, ఏ సమయంలో ఘర్షణలు చెలరేగినా వాటి పర్యవసానాలు అన్ని చోట్లా వుంటాయని చెప్పారు.

స్వేచ్ఛాయుత పాలస్తీనా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. సురక్షితమైన సరిహద్దుల మధ్య పాలస్తీనియన్లు ప్రశాంతంగా జీవించేలా రెండు దేశాల ఏర్పాటు ఒక్కటే ఈ సమస్యకు పరిష్కారమని ఆయన అన్నారు. ఈ దిశగా మనందరం ఉమ్మడిగా కృషి చేయాలని ఆయన పిలుపిచ్చారు. అయితే ఏ పక్షం తీరును కూడా జై శంకర్ ఖండించలేదు. పాలస్తీనాకు భారత్ అందించిన మానవతా సాయం గురించి మాత్రమే పునరుద్ఘాటించారు. ఇప్పటివరకు భారత్ 70టన్నుల సాయాన్ని అందించిందన్నారు. వాటిలో 16.5 టన్నుల ఔషధాలు, వైద్య సామాగ్రి వున్నాయన్నారు. ఇటీవల టెహరాన్‌లో పర్యటించిన జై శంకర్ ప్రాంతీయ పరిస్థితులపై, ఎర్ర సముద్రంలో భద్రతకు ఎదురవుతున్న ముప్పుపై ఇరాన్ నేతలతో చర్చించారు. గాజా యుద్ధం ఆరంభమైనప్పటి నుండి జై శంకర్, ప్రధాని నరేంద్ర మోడీ పశ్చిమాసియా ప్రాంత నేతలతో మాట్లాడుతునే వున్నారు. శుక్రవారం బహ్రెయిన్, ఈజిప్ట్ విదేశాంగ మంత్రులతో జై శంకర్ భేటీ అయ్యారు. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం క్యూబా ఉపాధ్యక్షుడు సాల్వడార్ వాల్డెస్ మీసా నామ్ సదస్సులో మాట్లాడుతూ, గాజాపై ప్రస్తుతం ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధం ఇప్పటివరకు చరిత్రలో నమోదైన అత్యంత దారుణమైన మారణహోమాల్లో ఒకటని విమర్శించారు.

ఎదురుకాల్పుల్లో మృతి చెందిన మావోయిస్టులు

ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

ముగ్గురు మావోయిస్టుల కాల్చివేత

ప్రజాశక్తి- చింతూరు (అల్లూరి జిల్లా)

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో శనివారం ఉదయం 7.30 గంటల సమయంలో పోలీసులకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. వారిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. పోలీసుల కథనం ప్రకారం... బాసగూడ పోలీస్ స్టేషన్ పరిధి మద్దెడు, బలంనేంద్ర అటవీ ప్రాంతంలో మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ నాయకులు వినోద్ కర్మ, ఆవుపల్లి కమాండర్ రాజు, పూణెం, విశ్వనాథ్ సమక్షంలో 20 మంది మావోయిస్టులు సమావేశమైనట్టు పోలీసులకు సమాచారం అందింది. దీంతో, పోలీస్ డిఆర్‌జి 2010 బెటాలియన్ కోబ్రా దళాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి. వారికి మావోయిస్టులు తారసపడడంతో ఇరు పక్షాల నడుమా కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. వారిలో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఉన్నారు. మృతుల పేర్లు తెలియరాలేదు. ఘటనా స్థలంలో పోలీసులకు పేలుడు పదార్థాలు, కొన్ని రకాల మందులు, దుస్తులు, వంట పాత్రలు లభ్యమయ్యాయి.

జిఓ 3 పునరుద్ధరణ

- అధికారంలోకి వస్తే ప్రత్యేక జిల్లాగా పోలవరం ప్రాంతం
- గిరిజనులను నమ్మించి గొంతు కోసిన వైసిపి
- అరకు, మండపేట 'రా కదలిరా' సభల్లో చంద్రబాబు

అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేటలో మాట్లాడుతున్న చంద్రబాబు

ప్రజాశక్తి - డుంబ్రిగుడ(అల్లూరి జిల్లా), రాజమహేంద్రవరం ప్రతినిధి

తాము అధికారంలోకి వస్తే సుప్రీంకోర్టులో పోరాడైనా జిఓ నంబర్ 3ని పునరుద్ధరిస్తానని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. గిరిజనులను వైసిపి ప్రభుత్వం నమ్మించి గొంతు కోసిందని విమర్శించారు. అల్లూరి జిల్లా డుంబ్రిగుడ మండలం అరకులోయ, అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేటలో ' రా కదలిరా' సభల్లో చంద్రబాబు మాట్లాడుతూ.. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు కాఫీ పంటను ప్రోత్సహించగా, నేడు వైసిపి ప్రభుత్వం గంజాయి సాగును ప్రోత్సహిస్తోందని విమర్శించారు. బాక్సైట్ తవ్వకాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన జగన్.. లేటరైట్ మైనింగ్ ముసుగులో బాక్సైట్‌ను కూడా తవ్వి భారతి సిమెంట్స్‌కు తరలిస్తున్నారని ఆరోపించారు. గిరిజనులకు 45 ఏళ్లకే పింఛను ఇస్తానని చెప్పి.. అమలు చేయకుండా సిఎం మోసం చేశారన్నారు. తాము అధికారంలోకి వస్తే పోలవరం ప్రాంతాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఏజెన్సీకి చెందిన అరకు, పాడేరు, పార్వతీపురం, సాలూరు, రంపచోడవరం ఎమ్మెల్యేలు అధికారం చేపట్టి కోట్లాది రూపాయలు సంపాదించుకున్నారని ఆరోపించారు. టిడిపి అరకు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా దొన్నుదొరను ప్రకటించారు. 15 మంది సర్పంచులు, ఇద్దరు ఎంపిటిసి సభ్యులు వైసిపి నుంచి టిడిపిలోకి చేరగా వారికి పార్టీ కండువాలు వేసి చంద్రబాబు ఆహ్వానించారు.

ఆక్వా రంగానికి యూనిట్‌కు రూ.1.50కే విద్యుత్

అధికారంలోకి రాగానే ఆక్వా రంగాన్ని ఆదుకునేందుకు యూనిట్ రూ.1.50కే విద్యుత్ అందిస్తానని చంద్రబాబు హామీ మిగతా 2లో

నేవీ ఆయుధ డిపో వద్దే..వద్దు

- రెండోసారి గ్రామ సభను అడ్డుకున్న గిరిజనులు
- మళ్లీ వస్తే ఊరుకోబోమని హెచ్చరిక

లోపలి పేజీలో..

తరిగిపోతున్న 'బీమా'

- 16 వేల మందికి రూ.219 కోట్లు మాత్రమే
- ఐదేళ్లుగా లబ్ధిదారులు, వ్యయంలో కోతలు

జమిలి ఎన్నికలు నిర్వహిస్తే ప్రతి15 ఏళ్లకూ రూ.10 వేల కోట్లు ఖర్చు

- రాజ్యాంగంలోని ఐదు ఆర్టికల్స్‌కు సవరణలు
- కేంద్రానికి నివేదించిన ఎన్నికల కమిషన్

న్యూఢిల్లీ : జమిలి ఎన్నికలు (లోక్‌సభ, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు) నిర్వహిస్తే కొత్త ఇవిఎంలు కోసం ప్రతి 15 ఏళ్లకు రూ.పదివేల కోట్లు అవసరమవుతాయని కేంద్ర ఎన్నికల సంఘం అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వానికి పంపిన ఒక సమాచారంలో ఈ విషయాన్ని ఎన్నికల సంఘం పేర్కొంది. ఇవిఎంల జీవిత కాలం 15 ఏళ్లు అని, జమిలి ఎన్నికలు నిర్వహిస్తే ఒక సెట్ ఇవింఎలను మూడుసార్లు ఎన్నికల్లో వినియోగించుకోవచ్చునని తెలిపింది. ఎన్నికల సంఘం అంచనా ప్రకారం ఈ ఏడాదిలో జరిగే లోక్‌సభ ఎన్నికల కోసం 11.80 లక్షల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఒకవేళ జమిలి ఎన్నికలు జరిగితే ప్రతి పోలింగ్ స్టేషన్‌లోనూ రెండు సెట్ల ఇవిఎంలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఒకటి లోక్‌సభ స్థానానికి, మరొకటి అసెంబ్లీ నియోజకవర్గానికి ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ప్రతి ఇవిఎంకి కంట్రోల్ యూనిట్ (సియు), బ్యాలెట్ యూనిట్ (బియు), ఓటర్-వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్ (వివిపిఎటి) మెషిన్ జత చేయాల్సి ఉంటుంది. గత ఎన్నికల అనుభవాల దృష్ట్యా ప్రతి పోలింగ్ స్టేషన్‌లోనూ సియు, బియు, వివిపిఎటిలు అదనంగా అవసరమని ఇసి పేర్కొంది. ఈ వివరాలను జమిలి ఎన్నికలపై కేంద్ర న్యాయ శాఖ పంపిన ప్రశ్నావళికి ఇచ్చిన సమాధానంలో ఎన్నికల సంఘం తెలిపింది. జమిలి ఎన్నికలు నిర్వహిస్తే కనీసం 45,75,100 బియులు, 33,63,300 సియులు, 36,62,600 వివిపిఎటిఎస్‌లు అవసరమని ఎన్నికల సంఘం పేర్కొంది. 2023 ప్రారంభంలో బియు ధర రూ.7,900, సియు ధర రూ. 9,800, వివిపిఎటి ధర రూ. 16,000గా ఉంది. ఇవిఎంల ధరతో పాటు పోలింగ్, భద్రతా సిబ్బంది కోసం, ఇవిఎంలు దాచి ఉంచడానికి, వాహనాలకు, రవాణాకు అదనంగా మరింత వ్యయం అవుతుందని ఎన్నికల సంఘం తెలిపింది. అన్నీ అనుకూలంగా ఉన్నా 2029లో మాత్రమే జమిలి ఎన్నికలు నిర్వహించగలమని ఎన్నికల కమిషన్ తెలిపింది. జమిలి ఎన్నికల కోసం రాజ్యాంగంలోని ఐదు ఆర్టికల్స్‌కు సవరణలు చేయాల్సి ఉంటుందని పేర్కొంది. పార్లమెంటు సభల కాలవ్యవధికి సంబంధించిన ఆర్టికల్ 83, లోక్‌సభను రాష్ట్రపతి రద్దు చేయడానికి సంబంధించిన ఆర్టికల్ 85, రాష్ట్ర శాసనసభల కాలవ్యవధికి సంబంధించిన ఆర్టికల్ 172, రాష్ట్రాల శాసనసభల రద్దుకు సంబంధించిన ఆర్టికల్ 174, రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలన విధించడానికి సంబంధించిన ఆర్టికల్ 356కు సవరణ చేయాల్సి ఉంటుందని ఎన్నికల కమిషన్ తెలిపింది. పార్టీ ఫిరాయింపులపై అనర్హతకు సంబంధించిన రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌లో కూడా కొన్ని అవసరమైన మార్పులు చేయాల్సి ఉంటుందని ఎన్నికల కమిషన్ తెలిపింది.

లోన్‌యాప్ వేధింపులకు విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి- రొంపిచర్ల (పల్నాడు జిల్లా)

లోన్‌యాప్ వేధింపులు తాళలేక పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలంలోని పరగటిచర్ల గ్రామానికి చెందిన బిటెక్ విద్యార్థి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పరగటిచర్ల గ్రామానికి చెందిన గుడిపూడి శ్యాంప్రసాద్ కుమారుడు విఘ్నేష్ (21) గుంటూరు విజ్ఞాన్ కళాశాలలో బిటెక్ నాల్గవ సంవత్సరం చదువుతున్నారు. లోన్‌యాప్ ద్వారా కొంత మొత్తం లోన్ తీసుకున్నారు. ఈ క్రమంలో విఘ్నేష్ చరవాణిలోని బంధువులు, స్నేహితుల ఫోన్ నంబర్లకు తన బాకీ వివరాలు పంపిస్తామని లోన్‌యాప్ సిబ్బంది బెదిరింపులకు పాల్పడడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లిన తర్వాత ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరి వేసుకొని శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

పాత పెన్షన్ అమలు కోసం రాజమండ్రిలో 28న సభ

• రాజకీయ పార్టీల వైఖరి స్పష్టం చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాత పెన్షన్ విధానం(ఓపిఎస్) సాధనకోసం ఈ నెల 28వ తేదిన రాజమండ్రిలో సభ నిర్వహిస్తున్నామని యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ వెల్లడించారు. అన్ని రాజకీయ పార్టీలను ఈ సభకు ఆహ్వానిస్తున్నామని, ఆయా పార్టీలు ఓపిఎస్‌పై వారి వైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ తర్వాత ప్రభుత్వ ఉద్యోగులుగా చేరిన వారందరికీ పాత పెన్షన్ స్థానంలో కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం(సిపిఎస్) అమల్లోకి వచ్చిందన్నారు. సిపిఎస్ తమకు వద్దని, పాత పెన్షన్ పునరుద్ధరించాలని పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధ్యాయులు పోరాటం చేస్తున్నారని వెల్లడించారు. పోరాటాల ఫలితంగా 50శాతం పెన్షన్ మాత్రం ఇస్తామని 2019 ఎన్నికల ముందు టిడిపి ప్రభుత్వం ప్రకటించిందని గుర్తుచేశారు. తాను అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో పాత పెన్షన్ అమలు చేస్తానని ప్రతిపక్షనేతగా పాదయాత్ర సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వాగ్దానం చేశారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల తరువాత ఓపిఎస్ సాధ్యం మిగతా 2లో

అంగన్‌వాడీలకు మద్దతుగా రాస్తారోకోలు

నెల్లూరులో సిఐటియు నాయకులను అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీస్ వాహనాలకు ఎదుట బైఠాయించిన అంగన్‌వాడీలు

- పలు జిల్లాల్లో కార్మిక, ప్రజాసంఘాల నాయకుల అరెస్టు
- నెల్లూరులో పోలీసుల కర్కశం
- పలువురు నాయకులకు అస్వస్థత

ప్రజాశక్తి- యంత్రాంగం

అంగన్‌వాడీలకు జీతాలు పెంచాలని, వారిపై ప్రభుత్వం నిర్బంధం ఆపాలని కోరుతూ శనివారం అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకోలు, ర్యాలీలు జరిగాయి. ఈ సందర్భంగా పలుచోట్ల పోలీసులు అరెస్టులకు పాల్పడ్డారు. నెల్లూరులో కార్మిక, ప్రజా సంఘాలు, అంగన్‌వాడీలు శాంతియుతంగా రాస్తారోకో నిర్వహిస్తుండగా పోలీసులు ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. నాయకులను బలవంతంగా అరెస్టు చేయడానికి ప్రయత్నించారు. అడ్డుకోబోయిన అంగన్‌వాడీల పట్ల మహిళలని కూడా చూడకుండా మగ పోలీసులు కర్కశంగా వ్యవహరించారు. బూటు కాళ్లతో తొక్కారు. పిడిగుద్దులు గుద్దారు. దీంతో, పలువురి అంగన్‌వాడీలకు, సిఐటియు నాయకులకు గాయాలయ్యాయి. నెల్లూరు అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్త ఎస్.వాణికి ఎడమ చేతి బొటనవేలు విరిగింది. నారాయణరెడ్డిపేట సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ డి.మునిలక్ష్మి అధిక రక్తపోటుకు గురై తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. రంగనాయకులపేట సెక్టార్ పరిధిలోని ఎస్‌కె శిలారమ్మ, అంబాపురం సెక్టార్ పరిధిలోని ఎస్.రత్నమ్మ, అంగన్‌వాడీ కార్యకర్త కె.పావని తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. సిఐటియు నెల్లూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టివివి.ప్రసాద్, కె.అజయ్‌కుమార్ స్పృహ తప్పి పడిపోయారు. అయినా, పోలీసులు వెనక్కి తగ్గలేదు. సిఐటియు నాయకులను బలవంతంగా అరెస్టు చేసి ఈడ్చుకుంటూ తీసుకెళ్లి పోలీసు వాహనంలో విసిరిపడేశారు. వారిని విడిచిపెట్టాలని డిమాండ్ చేస్తూ ఈ వాహనానికి ఎదురుగా అంగన్‌వాడీలు బైఠాయించారు. వారిని పోలీసులు దౌర్జన్యంగా పక్కకు నెట్టేసి సిఐటియు నాయకులను స్టేషన్‌కు తలించారు. ఆ తర్వాత వారిని విడిచి పెట్టారు. గాయపడిన కార్యకర్తలు, నాయకులు గాంధీ బొమ్మ సమీపంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసుల చర్యలతో నెల్లూరులోని విఆర్‌సి సెంటర్లో సుమారు గంట సేపు ఉద్రిక్తత నెలకొంది. ప్రకాశం జిల్లా ఒంగోలులోని ఆర్‌టిసి బస్టాండ్, సాగర్ లాడ్జి సెంటర్ వద్ద రాస్తారోకో చేస్తున్న కార్మిక, కర్షక, ప్రజాసంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేసి ఒంగోలు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అంగన్‌వాడీతో కలిసి బాపట్ల జిల్లా మార్టూరులో రాస్తారోకో చేస్తున్న సిఐటియు నాయకుడిని పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించడంతో ఆయన విడుదల చేయాలని కోరుతూ ర్యాలీగా పోలీస్ స్టేషన్‌కు అంగన్‌వాడీలు చేసుకున్నారు. దీంతో, ఆయను పోలీసులు విడుదల చేశారు. శ్రీకాకుళంలో 13 మంది నాయకులను పోలీసులు అరెస్టు టూ టౌన్ స్టేషన్‌కు తరలించారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో అంగన్‌వాడీల పట్ల సిఐ దురుసుగా ప్రవర్తించారు. వీరవాసరంలో సిఐటియు నాయకుడి అరెస్టును అంగన్‌వాడీలు అడ్డుకున్నారు. తణుకులో సిఐటియు నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. వారిని విడుదల చేయాలని పోలీస్ స్టేషన్ ఎదుట అంగన్‌వాడీలు బైఠాయించారు. దీంతో, వారిని పోలీసులు విడుదల చేశారు. కృష్ణా ఎన్‌టిఆర్ జిల్లా గన్నవరంలో రాస్తారోకో చేస్తున్న ప్రజా సంఘాల నాయకులను పోలీసుల అరెస్టు చేశారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో అఖిలపక్ష జెఏసి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణను, ఆందోళన కారులను పోలీసులు అరెస్టు చేసి చిలకలూరిపేట స్టేషన్‌కు తరలించారు. తిరుపతి జిల్లా వెంకటగిరిలో రాస్తారోకో చేస్తున్న వారిని అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నించడంతో తోపులాట చోసుకుంది. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజును పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఆయన విడుదల చేయాలంటూ పోలీసు స్టేషన్ ఎదుట అంగన్‌వాడీలు నినాదాలు చేశారు. చిత్తూరు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, విజయనగరం, పార్వతీపురం మన్యం, కాకినాడ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, కర్నూలు, నంద్యాల, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, ఎన్‌టిఆర్, ఏలూరు, గుంటూరు జిల్లాల్లో రాస్తారోకోలు జరిగాయి.

పోలీసుల దాడిలో స్పృహ తప్పిపడిన సిఐటియు నాయకులు టివివి.ప్రసాద్

అంగన్‌వాడీల సహనాన్ని పరీక్షించవద్దు
యూనియన్ ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు ఎస్.వరలక్ష్మి

కృష్ణా జిల్లా మచిలీపట్నం ధర్నా చౌక్‌లో అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు ఎస్.వరలక్ష్మి సందర్శించి మద్దతు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సహనాన్ని పరీక్షించకుండా వారికిచ్చిన హామీ మేరకు వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

మంత్రి పెద్దిరెడ్డికి అంగన్‌వాడీల నిరసన సెగ

అనంతపురం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అంగన్‌వాడీల నిరసన సెగ తగిలింది. ఈ నెల 23న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఉరవకొండ రానుండడంతో పర్యలన ఏర్పాట్లు పరిశీలించేందుకు పెద్దిరెడ్డి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న అంగన్‌వాడీలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ప్రధాన రోడ్డుపై బైఠాయించి ఆయన కాన్వాయ్‌ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు వారిని బలవంతంగా పక్కకు లాగిపడేశారు. దీంతో, అంగన్‌వాడీ కార్యకర్త జ్యోతి సొమ్మసిల్లి పడిపోయారు. అంగన్‌వాడీల సమస్యలు వినే ప్రయత్నం మంత్రి చేయలేదు. కనీసం కారు నుంచి కిందకు దిగలేదు. దీంతో, మంత్రి తీరుపై అంగన్‌వాడీలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీలకు మద్దతుగా నిలిచిన సిపిఎం, సిపిఐ నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. మంత్రి పర్యటన అనంతరం వారిని విడుదల చేశారు.

అనంతపురం జిల్లా ఉరవకొండలో మంత్రి పెద్దిరెడ్డి కాన్వాయిని అడ్డుకుంటున్న అంగన్‌వాడీలు

విజయవాడలో ఉద్రిక్తం

అంగన్‌వాడీలకు మద్దతుగా కార్మిక సంఘాల నాయకులు చేపట్టిన రాస్తారోకో విజయవాడలో ఉద్రిక్తంగా మారింది. కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు తదితర కార్మిక సంఘాల నాయకులు లెనిన్ సెంటర్‌కు చేరుకున్నారు. అక్కడ నుండి ఏలూరు రోడ్డుపై రాస్తారోకోకు బయలుదేరారు. అయితే అప్పటికే భారీ ఎత్తున చేరుకున్న పోలీసులు వ్యాన్లను అడ్డుపెట్టారు. మొత్తం నాయకులను చుట్టిముట్టి రాస్తారోకోకు అనుమతి లేదని నిలువరించారు. ఈ క్రమంలో స్వల్ప తోపులాట జరిగి పలువురు నాయకులకు గాయాలయ్యాయి. అనంతరం అరెస్టు చేసిన 40 మందిని వ్యానుల్లో ఎక్కించి రాజరాజేశ్వరీ కళ్యాణమండపానికి తరలించారు. అరెస్టయిన వారిలో ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ రవీంద్రనాథ్, జి ఓబులేసు, సిఐటియు రాష్ట్ర నాయకులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, నాయకులు నారాయణ, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలారి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవిచంద్ర, పిఒడబ్ల్యు నాయకులు పద్మ, కె దుర్గ, ఎఐటియుసి అనుబంధ అంగన్‌వాడీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లలిత తదితరులు పాల్గొన్నారు.

చొరవ చూపండి

- అంగన్‌వాడీల సమ్మెపై సిఎస్‌ను కోరిన వామపక్షాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేసేందుకు ప్రభుత్వం చొరవ ప్రదర్శించాలని వామపక్ష పార్టీలు కోరాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డినిక్యాంపు కార్యాలయంలో ఆయా పార్టీల నాయకులు శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నెల రోజులకుపైగా అంగన్‌వాడీలు శాంతియుతంగా సమ్మె నిర్వహిస్తున్నారని గుర్తుచేశారు. సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం తరపున మంత్రులు, అధికారులు అంగన్‌వాడీ యూనియన్ల నాయకులతో చర్చలు జరిపినప్పటికీ ప్రభుత్వం మొండి వైఖరి వల్ల ఫలితం లేకపోయిందని అన్నారు. ప్రధానమైన వేతనాల పెంపును ప్రభుత్వం సత్వరమే ఆమోదించాలని కోరారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం నిర్దిష్టమైన హామీ ఏదీ ఇవ్వకుండా సమ్మె విరమింపజేయాలని ఒత్తిడి చేయడం ఏం న్యాయమని ప్రశ్నించారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని రెండేళ్లుగా ప్రభుత్వాన్ని అంగన్‌వాడీలు కోరుతున్నారని వివరించారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో అనివార్యమై సమ్మెకు దిగారని తెలిపారు. పండగలు, ఇంటిపనులు, పిల్లలను, వృద్ధులను ఇంటివద్ద వదిలి సామరస్యంగా ఆందోళనలు చేస్తున్నారని వెల్లడించారు. సమ్మెను పరిష్కరించాల్సిందిపోయి ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తున్నారని తెలిపారు. టెర్మినేషన్స్ వైపు ప్రభుత్వ చర్యలు ఉన్నట్లు తమ పార్టీల దృష్టికి వచ్చింది, అలాంటి చర్యలను కట్టిపెట్టి, ఆందోళన చేస్తున్న మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. నాలుగు రోజులుగా ముఖ్యమైన నాయకులు నిరవధిక దీక్షలకు పూనుకొన్నారని, వీరి ఆరోగ్యాలు క్షీణిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీల ద్వారా లబ్ధిపొందుతున్న తల్లిదండ్రులు, గర్భవతులు, ప్రజలు, చివరికి అధికార పార్టీ నాయకులు, శాసనసభ్యులు కూడా న్యాయమైన కోర్కెల పరిష్కారానికి ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ మద్దతు తెలియజేస్తున్నారని వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం సంఘ నాయకులతో చర్చలు జరిపి న్యాయమైన కోర్కెల పరిష్కారానికి తగు చర్యలు తీసుకొని సమ్మె విరమింపజేయాలని, అంగన్‌వాడీ కార్మికులకు, లబ్ధి పొందుతున్న పేద కుటుంబాలు, గర్భవతులు, పిల్లలకు న్యాయం చేయాలని కోరారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన వారిలో సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు వి శ్రీనివాసరావు, కె రామకృష్ణ, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి నాయకులు పి ప్రసాద్, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ నాయకులు ఎన్ మూర్తి, శాసనమండలి పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ కెఎస్ లక్ష్మణరావు, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు రామకృష్ణ, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు రామకృష్ణ, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ నాయకులు ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు జనసేన జోనల్ కమిటీలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రానున్న సాధారణ ఎన్నికలకు జనసేన అధినేత పవన్‌కల్యాణ్ జోనల్ కమిటీలను శనివారం నియమించారు. ఈ మేరకు పార్టీ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఉత్తరాంధ్ర జోన్ కన్వీనర్లుగా తోట సత్యనారాయణ, ఎస్ విశ్వక్‌సేన్, వబ్బిన సత్యనారాయణతోపాటు ఆరుగురు కో-కన్వీనర్లు, ఐదుగురు కమిటీ సభ్యులతోపాటు లీగల్, డాక్టర్స్ టీమ్‌లను నియమించారు. గోదావరి జోన్ కన్వీనర్లుగా రాఘవయ్య చౌదరి, పినిశెట్టి బుజ్జి, నున్న గణేష్ నాయుడు, చిక్కాల వేణుతోపాటు 19 మంది సభ్యులుగా నియమించారు. వీరితోపాటు లీగల్, డాక్టర్స్ టీమ్‌లను నియమించారు. సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్లుగా బాడిగ శంకర్, కందా అమర్‌నాథ్, అలా అనిల్‌కుమార్, చీకటి వంశీదేవ్‌తోపాటు కో కన్వీనర్లుగా 13 మంది, కమిటీ సభ్యులుగా 14 మందిని నియమించారు. వీరితోపాటు లీగల్, డాక్టర్స్ టీమ్‌లను కూడా నియమించారు. రాయలసీమ జోన్ కన్వీనర్లుగా కొట్టే వెంకటేశ్వర్లు, కేతు బోయిన సురేష్‌బాబు, జోగినేని మణి, పగడాల మురళీ, కో-కన్వీనర్లుగా ఏడుగురు, కమిటీ సభ్యులుగా మరో 20 మందిని నియమించారు. రాయలసీమ జోన్-2 కన్వీనర్లుగా భవానీ రవికుమార్, పి పవన్‌కుమార్‌తోపాటు పలువురిని సభ్యులుగా నియమించారు.

పాత పెన్షన్ అమలుకోసం రాజమండ్రిలో 28న సభ

మొదటిపేజీ తరువాయి

కాదని చేతులేత్తేసిన విషయాన్ని గుర్తుచేశారు. మెరుగైన జిపిఎస్ విధానాన్ని తీసుకొస్తున్నామని చట్టం చేసి, 50శాతం పెన్షన్‌కు అదనంగా డిఎ ఇస్తామని చెబుతున్నారని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సిపిఎస్, జిపిఎస్‌లు నష్టదాయకమనిచెప్పారు. 30-35 ఏళ్లు ప్రభుత్వం కోసం ప్రజల కోసం పనిచేసిన ఉద్యోగికి ఓపిఎస్ జీవితం భద్రతనిస్తుందని, దీనినే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని పార్టీలు వారి మానిఫెస్టోలో ఓపిఎస్ అమలు చేస్తామని పొందుపరచాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం అన్ని రాజకీయ పార్టీలను రాజమండ్రి సభకు ఆహ్వానిస్తున్నామని వెల్లడించారు. ఓపిఎస్ అమలుపై వారి వైఖరి స్పష్టం చేయాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న 5.5లక్షల మంది ఉద్యోగుల సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని, వారి చివరి వేతనంలో 50శాతం పెన్షన్, గ్రాట్యూటి చెల్లించేలా పెన్షన్ స్కీం ప్రకటించాలని కోరారు. విలేకరుల సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎఎస్ కుసుమకుమారి, కార్యదర్శి ఎస్‌పి మనోహర్ కుమార్, ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం హనుమంతరావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె శ్రీనివాసరావు, ఎ సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో అంగన్‌వాడీలు బలి

- టిడిపి ప్రధాన కార్యదర్శి లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సిఎం వైఎస్ జగన్ పాలనలో అంగన్‌వాడీ చెల్లెమ్మలు బలయ్యారని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. అనాలోచిత నిర్ణయాలతో అన్ని తరగతుల ప్రజలను అవస్థల పాల్జేస్తున్నారని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటూ 40 రోజులుగా ఆందోళనలు చేస్తుంటే కనీస స్పందన లేకపోగా, విధుల్లోకి చేరకపోతే ఉద్యోగాలు పీకేస్తామని సజ్జల రామకృష్ణారెడ్డితో బెదిరింపులకు దిగుతున్నారని అన్నారు. ప్రభుత్వ మొండి వైఖరి కారణంగా ఇప్పటికే ఇద్దరు అంగన్‌వాడీలు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్మా ప్రయోగం జగన్ పాలిట భస్మాసుర హస్తంగా మారబోతోందని పేర్కొన్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా బెదిరిపోకుండా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. టిడిపి-జనసేన నేతృత్వంలో రాబోయే ప్రజా ప్రభుత్వం డిమాండ్లను పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు.

రాజకీయ లబ్ధి కోసమే అంబేద్కర్ విగ్రహం : వర్ల

రానున్న ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకే జగన్ రూ.404 కోట్లతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేశారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య విమర్శించారు. చంద్రబాబు పేరు పెట్టిన అంబేద్కర్ విదేశీ విద్యకు జగన్ తన పేరు పెట్టినప్పుడే రాష్ట్ర వ్యాప్తంగా దళితుల మనసు గాయపడిందని పేర్కొన్నారు. రూ.28 వేల కోట్ల సబ్‌ప్లాన్ నిధులు ఇతర పనులకు వినియోగించి దళితులకు అన్యాయం చేసిన పాపం విగ్రహ స్థాపనతో పోదన్నారు. అలాగే గతేడాది మార్చిలో జరిగిన పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారికి వర్ల లేఖ రాశారు. పట్టభద్రులు కానివారికి సైతం ఓటు హక్కు కల్పించి బోగస్ ఓట్లు వేసుకున్నారని విమర్శించారు.

'రా.. కదలిరా' సభలతో వైసిపి నాయకులకు మతి చలించిందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అరెస్టులకు వామపక్షాల ఖండన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంగన్‌వాడీల నిరవధిక సమ్మెకు మద్దతుగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో చేస్తున్న కార్మికులను, కార్మిక సంఘాల నాయకులను, అంగన్‌వాడీలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించాయి. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, సిపిఐఎంఎల్ న్యూడెమొక్రసీ నాయకులు వై సాంబశివరావు, చిట్టిపాటి వెంకటేశ్వర్లు, సిపిఐఎంఎల్ నాయకులు జాస్తి కిషోర్‌బాబు, ఎంసిపిఐయు నాయకులు కాటం నాగభూషణం, సిపిఐఎంఎల్ లిబరేషన్ నాయకులు ఎన్ మూర్తి, ఎస్‌యుసిఐసి నాయకులు బిఎస్ అమర్‌నాథ్, ఫార్వర్డ్‌బ్లాక్ నాయకులు పివి సుందరరామరాజు, ఆర్‌ఎస్‌పి నాయకులు జానకిరాములు ఉమ్మడిగా శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమ్మె విరమింప చేయడానికి నిర్దిష్ట ప్రతిపాదనలతో అంగన్‌వాడీ యూనియన్లతో చర్చించి పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా కార్మిక సంఘాలు జనవరి 20న రాస్తారోకోకు పిలుపునిచ్చాయని, ఈ పిలుపునకు స్పందించి అన్ని రంగాల కార్మికులు ఎక్కడికక్కడ ప్రశాంతంగా రాస్తారోకో చేస్తుండగా, కొన్నిచోట్ల పోలీసులు అరెస్టులు చేయడం గర్హనీయమని పేర్కొన్నారు. 40 రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం వేతనం పెంపుపై ముందుకు రావడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కారణంగా చర్చలు నిష్ఫలమయ్యాయని, ఉద్యోగుల కోర్కెలు పరిష్కరించకుండా ఎస్మా చట్టాన్ని ప్రయోగించి టెర్మినేట్ చేస్తామని బెదిరింపులకు పాల్పడటం, నిరంకుశంగా వ్యవహరించడం అప్రజాస్వామికమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల కోర్కెలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని నాయకులు డిమాండ్ చేశారు.

సమ్మె ఒప్పందాలు అమలు చేయండి

- మంత్రివర్గ ఉపసంఘం సభ్యులకు మునిసిపల్ ఫెడరేషన్ వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మంత్రి ఆదిమూలంకు వినతిపత్రం అందజేస్తున్న కె.ఉమామహేశ్వరరావు,

సమ్మె సమయంలో చేసుకున్న ఒప్పందాలను అమలుచేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ (సిఐటియు) మంత్రివర్గ ఉపసంఘ సభ్యులకు విజ్ఞప్తి చేసింది. ఆ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి బి.ముత్యాలరావులు మంత్రి వర్గ ఉప సంఘం సభ్యులు బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్‌లను శనివారం కలిసి వినతి పత్రాలు అందజేశారు. సమ్మెకాలపు జీతాల చెల్లింపుకు సంబంధించి మినిట్స్‌కాపీలో సమ్మెకాలపు దినాలకు సమానంగా సెలవు దినాల్లో పనిచేయాలనే నిబంధనను ఉపసంహరించాలని, సమ్మెకాలంలో పేరుకుపోయిన చెత్త, డ్రైనేజీ కాలువలను పండుగ రోజుల్లో కూడా సెలవులు తీసుకోకుండా కార్మికులు అదనపు పనిగంటలు పనిచేశారని ఫెడరేషన్ నాయకత్వం మంత్రుల దృష్టికి తీసుకొచ్చింది. చర్చల సందర్భంగా ఇచ్చిన హామీల మేరకు జీఓలు వెంటనే జారీ చేయాలని కోరింది. క్లాప్ ఆటో డ్రైవర్లకు సంబంధించిన జాయింట్ మీటింగ్ వెంటనే ఏర్పాటు చేయాలని ఫెడరేషన్ కోరింది. మునిసిపల్ కార్మికుల 16 రోజుల సమ్మె కాలానికి సంబంధించి ఒప్పందాలైన సంక్రాంతి కానుక రూ.వెయ్యితో పాటు సమ్మెకాలం జీతాలు వెంటనే చెల్లిస్తామని ఈ సందర్భంగా మునిసిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ హామీ ఇచ్చారు. నాయకుల సమక్షంలోనే ఆయన ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మీతో ఫోన్‌లో మాట్లాడారు. రెండు మూడు రోజుల్లో జీతాల చెల్లింపులకు మెమోలు జారీ చేసి వెంటనే కార్మికులకు చెల్లింపులు చేయాలని ఆదేశించారు.

కులగణన నుంచి ఎఎన్‌ఎమ్‌లకు మినహాయింపు

- సిఎస్‌కు వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఈ నెల 19 నుంచి ప్రారంభమైన కులగణన సర్వే నుంచి గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న గ్రేడ్-3 ఎఎన్‌ఎమ్‌లను మినహాయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, ఎపి పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శనివారం వేర్వేరుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డికి లేఖ రాశారు. ఒక వైపు కులగణన సర్వేలో పాల్గొనాలంటూ ఒత్తిడి చేస్తూ మరో వైపు ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ (ఆన్‌లైన్ ఎకనాలెడ్జ్‌మెంట్) పూర్తి చేయలేదంటూ సంజాయిషీ నోటీసులు ఇవ్వడం ఏమిటని ఆయా యూనియన్లు ప్రశ్నిస్తున్నాయి. సిఎస్‌కు లేఖ రాసిన వారిలో ఎపిజిఇఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు జి ఆస్కారరావు, ఎస్‌కె బాబాసాహెబ్, కోశాధికారి బి శైలజ ఉన్నారు.

విఒఎల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలి

- మంత్రి బొత్సకు విఒఎ ఉద్యోగుల సంఘం వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విఒఎల ఉపాధిని దెబ్బతీసే మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలని ఎపి వెలుగు విఒఎ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం (సిఐటియు) కోరింది. మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు బొత్స సత్యనారాయణను తన క్యాంపు కార్యాలయంలో శనివారం ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రూపాదేవి, కె ధనలక్ష్మి శనివారం కలిస వినతిపత్రం అందజేశారు. ఏ కారణంతో చనిపోయినా రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత కోసం హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని కోరారు. అన్ని రకాల బకాయిలు చెల్లించాలని కోరారు. 15 సంఘాలలోపు ఉన్న విఒఎలకు వేతనాలు చెల్లించాలని, మెర్జ్ వల్ల ఉపాధి కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. పొదుపు సంఘాలకు రూ.5 లక్షల వడ్డీ రాయితీ ఇవ్వాలని, రూ.20 లక్షల వరకు జీరో వడ్డీ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. డ్వాక్రా సభ్యులతో బలవంతపు కొనుగోళ్లు చేయించొద్దని కోరారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30, 31 తేదీల్లో విజయవాడలో రాష్ట్ర ధర్నా, వంటా వార్పు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో యూనియన్ కోశాధికారి ఎ తిరుపతమ్మ, ఉపాధ్యక్షులు పరంజ్యోతి ఉన్నారు.

పల్నాడులో పెద్దపులి హతం

- ఆలస్యంగా వెలుగులోకి
- 14 మంది అరెస్టు

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి/మాచర్ల

పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం పిచ్చయ్యబావి తండా సమీపంలో అడవి జంతువులు బారి నుంచి పంటలను రక్షించుకునేందుకు ఏర్పాటు చేసిన విద్యుత్ వైర్లు తగిలి పెద్దపులి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యుత్ తీగలు తగిలి పులి చనిపోయిందని తెలుసుకున్న పిచ్చయ్యబావి తండా వాసులు.. పులి మృతదేహాన్ని కొండ ప్రాంతానికి తీసుకువెళ్లి దహనం చేశారు. అటవీశాఖ అధికారులకు సమాచారం అందడంతో వారు ఘటనాస్థలికి చేరుకున్నారు. అప్పటికే తగలబడిన కళేబరాన్ని అటవీ అధికారులు స్వాధీనం చేసుకుని, ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. సాధారణ జంతువు అనుకొని తొలుత ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. వెంటనే వారు బెయిల్‌పై విడుదలయ్యారు. మృతి చెందిన జంతువు పెద్దపులిగా నివేదిక రావడంతో ఇందుకు బాధ్యులైన నిందితులను గుర్తించే పనిలో పడ్డారు. రాజకీయ ఒత్తిడితో ఈ కేసులో కొంతజాప్యం చేసిన అధికారులు తరువాత కేంద్ర అటవీశాఖకు సమాచారం అందడంతో దర్యాప్తును ముమ్మరం చేశారు. విచారణలో గ్రామస్తులు సహకరించకపోవడం, అసలు విషయం చెప్పకపోవడంతో డాగ్‌స్క్వాడ్‌ను పిలిపించి అధికారులు దర్యాప్తు చేశారు. గ్రామంలోని 14 మంది ఇళ్ల వద్దకు డాగ్ వెళ్లడంతో వారందరిపై అటవీ శాఖ అధికారులు కేసు నమోదు చేశారు. 12 మంది నిందితులను శుక్రవారం అరెస్ట్ చేసి శనివారం మాచర్ల మున్సిపల్ స్టేట్ కోర్టులో హాజరుపరిచారు. నాగార్జునసాగర్ మార్కాపురం వన్యప్రాణి విభాగ అటవీ ప్రాంతంలో ఒక పెద్ద పులి రెండు పులి పిల్లలు తిరుగుతున్నాయని, రెండు పిల్లలలో ఒక పిల్ల కొండపై నుంచి పడి చనిపోయినట్లుగా అధికారులు అనధికారికంగా చెబుతున్నారు. రెండో పిల్ల తల్లి నుండి విడిపోయి తన వేట ప్రదేశాన్ని వెళ్లే క్రమంలో భాగంగా ఈ విద్యుత్ తీగలకు తగిలి చనిపోయినట్లుగా అధికారులు చెబుతున్నారు.

జిఓ3 పునరుద్ధరణ

మొదటిపేజీ తరువాయి

ఇచ్చారు. ధాన్యం కొనుగోలులో పాత పద్ధతిని తీసుకొస్తామని, ఇన్సూరెన్స్ విధానం అమల్లోకి తెచ్చి కష్టకాలంలో రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. దళిత ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి అని విమర్శించారు. అంబేద్కర్ విగ్రహం పెట్టి సామాజిక న్యాయం అంటూ ప్రచారం చేస్తే నమ్మేదెవరని ప్రశ్నించారు. వైసిపి పాలనలో ఏ వర్గమూ సంతోషంగా లేదన్నారు. బిసిల రుణం తీర్చుకుంటామని హామీ ఇచ్చారు. సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసి రక్షణ చట్టం తీసుకొస్తామన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ముమ్మిడివరంలో బ్రిడ్జి నిర్మిస్తామన్నారు. మాజీ స్పీకర్ బాలయోగి చిరకాల వాంఛ అయిన కోనసీమ రైల్వే లైన్ పూర్తి చేసే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.

డ్రైవర్ల రిక్రూట్‌మెంటుకు ప్రతిపాదనలు

సమస్యల పరిష్కారానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సానుకూలత

- ఎన్ఎమ్‌యు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎపిఎస్‌ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సానుకూలంగా ఉన్నారని ఎపిపిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ పేర్కొంది. విజయవాడ ఆర్‌టిసి భవన్ కేంద్ర కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల కమిటీతో శుక్రవారం భేటీ జరిగిందని, చర్చల సారాంశాన్ని యూనియన్ నేతలు శనివారం విడుదల చేశారు. కొత్తగా డ్రైవర్స్‌ను రిక్రూట్‌మెంట్ చేసేందుకు ప్రభుత్వ అనుమతికి ప్రతిపాదనలు పంపుతున్నామని, అనుమతి వచ్చిన వెంటనే రిక్రూట్ చేస్తామని ఇడిలు ప్రకటించినట్లు తెలిపారు. ఉద్యోగ విరమణ, త్వరలో ఉద్యోగ విరమణ చేసే ఉద్యోగులకు ఎపిఎస్‌ఆర్‌టిసి డిస్పెన్సరీల ద్వారా ప్రస్తుతం ఉన్న వైద్య సౌకర్యాలను కొనసాగిస్తూ నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు రూ.30 వేలు, గెజిటెడ్ ఉద్యోగులకు రూ.40 వేలు కట్టించుకుని ఇహెచ్‌ఎస్ అమలు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని చెప్పినట్లు పేర్కొన్నారు. ఫైనాన్స్ శాఖ కూడా అంగీకారం తెలిపిందని, ఆదేశాలు రాగానే అమలు చేసేందుకు ఇడిలు అంగీకరించినట్లు ఎన్ఎమ్‌యు నేతలు తెలిపారు. స్పెషల్ సర్వీసులు పంపిన సమయాల్లో, సర్వీస్‌లు రద్దయి డ్యూటీ పడనప్పుడు, మిగిలిపోయిన ఉద్యోగులకు నిర్బంధపు సెలవులు ఇవ్వకుండా డ్యూటీ ఇచ్చే విధంగా ఆదేశాలు ఇవ్వడానికి కూడా అంగీకరించారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే నైటవుట్ సర్వీసులకు ఆయా ప్రాంతాల్లో అద్దె ప్రాతిపదికన విశ్రాంతి గదులు ఏర్పాటు చేసేందుకు, డిపో, బస్టాండుల్లో విశ్రాంతి తీసుకోవడానికి అవసరమైన విధంగా ఏర్పాట్లు చేసేందుకు కూడా ఆదేశాలిచ్చేందుకు అంగీకరించారన్నారు. చర్చల్లో ఇడి(ఎ) కె బ్రహ్మానందరెడ్డి, ఇడి(ఒ) ఎ కోటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంజినీరింగ్ (ఇన్‌ఛార్జి) రవివర్మ, ఎఫ్ఎ అండ్ సిఎఒ ఎన్‌వి రాఘవరెడ్డి, చీఫ్ పర్సనల్ మేనేజరు స్వరూపానందరెడ్డి పాల్గొనగా, ఎపిపిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నుంచి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పివి రమణారెడ్డి, వై శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు కె శ్రీనివాసరాజు, కె శివారెడ్డి, కోశాధికారి పివివి మోహన్, కార్యదర్శి ఎస్ రవీంద్రారెడ్డి, సంయుక్త కార్యదర్శి ఎస్ రాజేష్‌కుమార్ హాజరయ్యారు.

ఎస్‌వియులో ఎపి లాసెట్, పిజి లాసెట్ స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి - ఎస్‌వియు క్యాంపస్ (తిరుపతి)

వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో స్పాట్ అడ్మిషన్ల ద్వారా ఎపి లాసెట్ అండ్ ఎపి పిజి లాసెట్- 2023 (ఎల్‌ఎల్‌ఎం, ఎల్‌ఎల్‌బి (ఐదు సంవత్సరాలు) కోర్సుల్లో చేరదలచిన విద్యార్థులకు ఉన్నత విద్యామండలి మరో అవకాశం కల్పించినట్లు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య మురళీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఎస్‌వియులోని లా విభాగాల్లో ఉన్న ఖాళీ సీట్లను స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. 25న లా సెట్, పిజి లాసెట్ -2023 సర్టిఫికేషన్ వెరిఫికేషన్, స్పాట్ అడ్మిషన్స్ జరుగుతాయని పేర్కొన్నారు. ఇప్పటి వరకు సీట్లు పొందని విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో రిపోర్టు చేయవచ్చని తెలియజేశారు. లా సెట్ -2023సెట్‌లో ర్యాంకు పొందిన విద్యార్థులు మాత్రమే స్పాట్ అడ్మిషన్లకు అర్హులని, గతంలో రెండు ఫేజ్‌లలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు అనర్హులని, స్పాట్ అడ్మిషన్ల ద్వారా చేరిన వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం వర్తించదని, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆదేశాల మేరకు ఈ అడ్మిషన్ల ప్రక్రియ కార్యక్రమాన్ని జరుపుతున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు svuniversity.edu.in/doa వెబ్‌సైట్ సందర్శించవచ్చని పేర్కొన్నారు.

శ్రీవారి దర్శనానికి 18 గంటలు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమలలో యాత్రికుల రద్దీ కొనసాగుతోంది. ఉచిత సర్వదర్శనానికి 16 కంపార్ట్‌మెంట్లలో యాత్రికులు వేచి ఉన్నారు. శ్రీవారి దర్శనానికి వీరికి 18 గంటల సమయం పడుతోంది. పాఠశాలలకు సెలవులు పొడగించడంతో యాత్రికుల రద్దీ పెరిగినట్లు అధికారులు భావిస్తున్నారు. శనివారం సాయంత్రం వరకు 69 వేల మంది యాత్రికులు శ్రీవారిని దర్శించుకున్నారు.

శ్రీవారిని దర్శించుకున్న సినీ ప్రముఖులు

నైవేద్య విరామ సమయంలో హాస్యనటుడు బ్రహ్మానందం, ఆయన కుమారుడు రోషన్ కార్తీక్, యాంకర్ సుమ, ప్రముఖ నేపథ్య గాయని సునీత వేర్వేరుగా స్వామివారి మూల విరాట్టును దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు స్వామివారి శేషవస్త్రం సమర్పించి, తీర్థప్రసాదాలను అందజేశారు.

3 నుంచి 5 వరకు ధార్మిక సదస్సు

ఫిబ్రవరి మూడు నుంచి ఐదు వరకు శ్రీ వేంకటేశ్వర ధార్మిక సదస్సునిర్వహించనున్నట్టు టిటిడి అధికారులు తెలిపారు. సదస్సుకు దేశవ్యాప్తంగా మఠాలు, పీఠాలకు చెందిన స్వామీజీలతోపాటు భావసారూప్యం గల సంస్థల ప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు.

తరిగిపోతున్న 'బీమా'

- 16 వేల మందికి రూ.219 కోట్లు మాత్రమే
- ఐదేళ్లుగా లబ్ధిదారులు, వ్యయంలో కోతలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

వైఎస్ఆర్ బీమా కుదించుకుపోతోంది. లబ్ధిదారుల సంఖ్యతోపాటు, వారికోసం వెచ్చిస్తున్న నిధులు కూడా తగ్గిపోతున్నాయి. గడిచిన ఐదేళ్ల కాలంలో పరిశీలిస్తే ఈ కుదింపు స్పష్టంగా కనిపిస్తోంది. 67 వేల మంది లబ్ధిదారుల సంఖ్య నుంచి ప్రస్తుతం 17 వేల మంది లబ్ధిదారులకు తగ్గిపోవడం గమనార్హం. నిధుల వ్యయం కూడా 2019-20లో రూ.1,058 కోట్లుగా ఉండగా, అది తాజా ఆర్థిక సంవత్సరంలో రూ.219 కోట్లకు తగ్గిపోయింది.

దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారిలో మరణం సంభవించినా, అంగవైకల్యం ఏర్పడినా వైఎస్ఆర్ బీమా ద్వారా ఆర్థిక సహాయం అందిస్తారు. కుటుంబ పోషణలో కీలకంగా ఉండే వ్యక్తి చనిపోవడం వల్ల ఆ కుటుంబం రోడ్డున పడకుండా ఉండేందుకు గానూ చాలా సంవత్సరాలుగా గత, తాజా ప్రభుత్వాలు కూడా ఈ పథకాన్ని అమలు చేస్తున్నాయి. దీనికోసం ప్రతియేటా బడ్జెట్‌లో నిధులు కూడా కేటాయిస్తున్నారు. కొన్నేళ్లుగా నిధుల వ్యయం తగ్గిపోతున్నట్లు కనిపిస్తోంది. తాజాగా వెలుగుచూసిన గణాంకాలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతోంది. ఇదే పథకానికి కేంద్రం నుంచి కూడా ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా

యోజన కింద కొంత నిధులు వస్తున్నాయి. అయితే రాష్ట్ర అధికారులు చెబుతున్న లెక్కల మేరకు 2021 నుంచి ఈ నిధులు రావడం లేదని తెలుస్తోంది. లబ్ధిదారులు, వ్యయం వివరాల్లో జీవన్ జ్యోతి బీమా పేరును అధికారులు చెప్పకపోవడంతో ఈ నిధులు రావడం లేదన్న భావన వ్యక్తమవుతోంది.

గత ఐదేళ్లలో వైఎస్ఆర్ బీమా లబ్ధిదారులు, వ్యయం

ఏడాది	లబ్ధిదారులు	వ్యయం (రూ.కోట్లలో)
2019-20	67,247	1,058
2020-21	12,371	261
2021-22	28,664	332
2022-23	34,185	483
2023-24 (డిసెంబర్ వరకు)	16,399	219

2014-15 నుంచి రెండేళ్లపాటు బీమా పథకం లేకపోగా, తరువాత 2016-17లో అప్పటి ముఖ్యమంత్రి పేరున చంద్రన్న బీమాను అమలు చేశారు. 2017-18 నుంచి రెండేళ్లపాటు చంద్రన్న బీమా, జీవన్ జ్యోతి బీమాను కలిపి అమలు చేయగా, 2019-20లో వైఎస్ఆర్ బీమా, జీవన్‌జ్యోతి బీమాను అమలు చేశారు. తరువాత ఏడాది నుంచి కేవలం వైఎస్ఆర్ బీమాను మాత్రమే అమలు చేస్తున్నట్లు కార్మికశాఖ చెబుతోంది.

రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం

- వైఎస్.షర్మిల

ప్రజాశక్తి - వేంపల్లె/అమరావతి బ్యూరో


వైఎస్ఆర్ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న పిసిసి ఛీఫ్ షర్మిల, కాంగ్రెస్ నేతలు

రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని వైఎస్.షర్మిల అన్నారు. పిసిసి అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించే ముందు శనివారం వైఎస్ఆర్ జిల్లా కడపలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమాధి వద్ద మాజీ ఎంపి కెవిపి రామచంద్రరావు, ఎఐసిసి సభ్యులు రఘువీరారెడ్డి, పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి, పిసిసి మాజీ అధ్యక్షులు శైలజానాథ్, మాజీ మంత్రి అహ్మదుల్లాతో కలిసి నివాళు లర్పించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తాను శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. రాహుల్ గాంధీని భారత ప్రధానిగా చేయాలన్నదే తన తండ్రి ఆశయమన్నారు. ఆయన అడుగు జాడల్లో నడించేందుకు కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ పాలనలో సెక్యులర్, ఫ్యూడలిజం అనే పదాలకు అర్థం లేకుండా పోయిందని, రాజ్యాంగానికి గౌరవం లేకుండా పోయిందని విమర్శించారు. ఇవన్నీ మళ్లీ నెలకొనాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు.

కాంగ్రెస్‌లోకి మాజీ మంత్రి అహ్మదుల్లా

షర్మిల సమక్షంలో మాజీ మంత్రి అహ్మదుల్లాకాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు ఆమె కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అహ మ్మదుల్లా కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం రఘువీరారెడ్డి, శైలజానాథ్, కెవిపి రామచంద్రరావు మాట్లాడుతూ.. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రెండుసార్లు అధికారంలోకి వచ్చేందుకు వైఎస్ఆర్ దోహద పడినట్లు తెలిపారు. మళ్లీ అటువంటి బాధ్యత షర్మిల తీసుకున్నారని చెప్పారు. అంతకుముందు కడప నుండి భారీ కాన్వాయ్‌తో షర్మిల ఇడుపులపాయకు చేరుకున్నారు. కడప, అన్నమయ్య, అనంతపురం జిల్లాల నుండి కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా తరలిరావడంతో ఇడుపులపాయ కిటకిటలాడింది.

నేడు పిసిసి అధ్యక్ష బాధ్యతల స్వీకరణ

పిసిసి అధ్యక్షులుగా వైఎస్ షర్మిల ఆదివారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇడుపులపాయ నుంచి బయలుదేరి ఉదయం 9:30 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అనంతరం తాడిగడప మున్సిపాలిటీ కానూరులోని ఆహ్వానం కళ్యాణ మండపం వరకు ర్యాలీగా వెళ్లనున్నారు. ఉదయం 11 గంటలకు రాష్ట్ర పిసిసి అధ్యక్షులుగా షర్మిల బాధ్యతలు స్వీకరించనున్నారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నేతలతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 3 గంటలకు ఆంధ్రరత్న భవన్‌కు చేరుకుంటారని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పేర్కొంది.

విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై 29 నుంచి 31 వరకూ ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్‌పిడిసిఎల్) 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను సమర్పించిన ఆర్థిక ఆవశ్యకత, విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై ఈ నెల 29 నుంచి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణా మండలి (ఎపిఇఆర్‌సి) బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్/ ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోషరావు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

విశాఖపట్నంలోని ఎపిఇపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం నుంచి ఈ నెల 29, 30, 31 తేదీల్లో మూడు రోజులపాటు ఎపిఇఆర్‌సి చైర్మన్ జస్టిస్ సి.వి. నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో జరిగే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో సభ్యులు ఠాకూర్‌రామ్ సింగ్, పి.వెంకట రామారెడ్డిలు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇంధన శాఖ, ఎపిఎస్‌పిడిసిఎల్, ఎపిఇపిడిసిఎల్, ఎపిసిపిడిసిఎల్ అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. అభ్యంతరదారులు తమకు సమీపంలోని ఎపిఎస్‌పిడిసిఎల్ సర్కిల్ కార్యాలయాల నుంచి గానీ, లేదా డివిజనల్ కార్యాలయాల నుంచి గానీ ఆయా తేదీల్లో జరిగే వీడియో కాన్ఫరెన్స్‌లో కోవిడ్-19 నిబంధనలను అనుసరించి పాల్గొని, టారిఫ్ ప్రతిపాదనలపై సూచనలు, అభ్యంతరాలు, అభిప్రాయాలను తెలియజేయవచ్చని తెలిపారు.

ఈ నెల 29, 30, 31 తేదీల్లో ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, తర్వాత మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్తు వినియోగదారులు లైవ్ స్ట్రీమింగ్ లింక్ ద్వారా ఈ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించవచ్చని తెలిపారు.

ఏ పార్టీలో చేరేది త్వరలో చెబుతా : రావెల

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తాను ప్రస్తుతం ఏ పార్టీలో లేనని, ఏ పార్టీలో చేరేది త్వరలో చెబుతానని మాజీ మంత్రి రావెలకిషోర్ బాబు తెలిపారు. గుంటూరు అరండల్‌పేటలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం ద్వారా దళిత జాతికి సిఎం జగన్ గౌరవం పెంచారన్నారు. విగ్రహం ఏర్పాటు కాకుండా మ్యూజియం, లైబ్రరీ తోపాటు ఒక గొప్ప పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడంపై దళితులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. సామాజిక న్యాయం, అణగారిన, దళిత, గిరిజన, మైనార్టీల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన పోరాటాలకు తగిన గుర్తింపు లభించిందన్నారు.

బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ (కార్పొరేట్ డేటర్స్‌కు వ్యక్తిగత హామీదారులు కొరకు బ్యాంక్రప్టసీ ప్రాసెస్ కొరకు అడ్జుడికేటింగ్ అథారిటీకు దరఖాస్తు) రూల్స్, 2019 యొక్క రూల్ 9(1) క్రింద)

మెసర్స్ చాడలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ యొక్క సిహెచ్. వరలక్ష్మి పర్సనల్ గ్యారంటర్ యొక్క రుణదాతలు శ్రద్ధవహించుట కొరకు

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ (కార్పొరేట్ డేటర్స్‌కు వ్యక్తిగత హామీదారులు కొరకు బ్యాంక్రప్టసీ ప్రాసెస్ కొరకు అడ్జుడికేటింగ్ అథారిటీకు దరఖాస్తు) రూల్స్, 2019 యొక్క రూల్ 9(1) క్రింద, సిహెచ్. వర లక్ష్మి నివాసం: ఇ.నం.:8-3-988/19, ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500073 వారిపై సిపి.(ఐబి)నం. 111/121/హెచ్‌డిబి/2023లో 17.01.2024న (కాపీ లభించిన తేది 19.01.2024) పై బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ప్రారంభవించవలసిందిగా కోరబడినది.
సిహెచ్. వర లక్ష్మి యొక్క రుణదాతలు ఇందుమూలంగా కోరునది ఏమనగా, వారి క్లెయింలను ఎలక్ట్రానిక్ సమాచారం లేదా కొరియర్, స్పీడ్ పోస్టు, లేదా రిజిస్టర్డ లెటర్ ద్వారా మద్దతు పత్రాలు మరియు రుజువుతోపాటు 28.01.2024న లేదా ముందుగా, దిగువ ఇవ్వబడిన చిరునామా వద్ద బ్యాంక్రప్టసీ ట్రస్టీకు సమర్పించవలసిందిగా కోరబడుచున్నది.

క్ర.సం.	బ్యాంక్రప్ట్ వివరాలు	
1.	బ్యాంక్రప్ట్ పేరు	సిహెచ్. వర లక్ష్మి
2.	బ్యాంక్రప్ట్ చిరునామా	ఇ.నం. 8-3-988/19, ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500073.
3.	బ్యాంక్రప్టసీ ప్రారంభ తేది	17.01.2024 (కాపీ అందిన తేది 19.01.2024)
4.	క్లెయింలు సమర్పించుటకు చివరి తేది	28.01.2024
	బ్యాంక్రప్టసీ ట్రస్టీ వివరాలు	
5.	బ్యాంక్రప్టసీ ట్రస్టీగా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ యొక్క పేరు & రిజిస్ట్రేషన్ నంబరు	ఎం. మధుసూధన రెడ్డి Reg.No. IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427 AFA No. AA1/11427/02/291024/106193 వాలిడేటెడ్ తేది: 29.10.2024.
6.	బోర్డుతో రిజిస్టరైన బ్యాంక్రప్టసీ ట్రస్టీ యొక్క చిరునామా& ఇ-మెయిల్.	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్‌ఎస్ఆర్ ఇడెన్ రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్- 500034, Email: mmreddyandco@gmail.com మొబైల్ నం. 9848271555.
7.	బ్యాంక్రప్టసీ ట్రస్టీతో సంప్రదింపుల కొరకు వినియోగించు చిరునామా& ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్‌ఎస్ఆర్ ఇడెన్ రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, E-mail:- irppgchadalavada@gmail.com

తప్పుడు లేదా తప్పుత్రోవ పట్టించు క్లెయింలు సమర్పించిన, ఇన్సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని ఇతర వర్తించు చట్టాల యొక్క నియమాలతో అనుసరించి జరిమానాలు, లేదా జైలు శిక్షకు గురికాగలరు.

తేది: 21.01.2024
ప్రదేశం: హైదరాబాద్

మలిగి మధుసూధన రెడ్డి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ

బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ (కార్పొరేట్ డేటర్స్‌కు వ్యక్తిగత హామీదారులు కొరకు బ్యాంక్రప్టసీ ప్రాసెస్ కొరకు అడ్జుడికేటింగ్ అథారిటీకు దరఖాస్తు) రూల్స్, 2019 యొక్క రూల్ 9(1) క్రింద)

మెసర్స్ చాడలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ యొక్క టి.వి.సుబ్బయ్య పర్సనల్ గ్యారంటర్ యొక్క రుణదాతలు శ్రద్ధవహించుట కొరకు

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ (కార్పొరేట్ డేటర్స్‌కు వ్యక్తిగత హామీదారులు కొరకు బ్యాంక్రప్టసీ ప్రాసెస్ కొరకు అడ్జుడికేటింగ్ అథారిటీకు దరఖాస్తు) రూల్స్, 2019 యొక్క రూల్ 9(1) క్రింద, టి.వి.సుబ్బయ్య నివాసం: ఇ.నం.:8-3-988/19, ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500073 వారిపై సిపి.(ఐబి)నం. 109/121/హెచ్‌డిబి/2023లో 17.01.2024న (కాపీ లభించిన తేది 19.01.2024) పై బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ప్రారంభవించవలసిందిగా కోరబడినది.
శ్రీ టి.వి.సుబ్బయ్య యొక్క రుణదాతలు ఇందుమూలంగా కోరునది ఏమనగా, వారి క్లెయింలను ఎలక్ట్రానిక్ సమాచారం లేదా కొరియర్, స్పీడ్ పోస్టు, లేదా రిజిస్టర్డ లెటర్ ద్వారా మద్దతు పత్రాలు మరియు రుజువుతోపాటు 28.01.2024న లేదా ముందుగా, దిగువ ఇవ్వబడిన చిరునామా వద్ద బ్యాంక్రప్టసీ ట్రస్టీకు సమర్పించవలసిందిగా కోరబడుచున్నది.

క్ర.సం.	బ్యాంక్రప్ట్ వివరాలు	
1.	బ్యాంక్రప్ట్ పేరు	శ్రీ టి.వి. సుబ్బయ్య
2.	బ్యాంక్రప్ట్ చిరునామా	ఇ.నం. 8-3-988/19, ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500073.
3.	బ్యాంక్రప్టసీ ప్రారంభ తేది	17.01.2024 (కాపీ అందిన తేది 19.01.2024)
4.	క్లెయింలు సమర్పించుటకు చివరి తేది	28.01.2024
	బ్యాంక్రప్టసీ ట్రస్టీ వివరాలు	
5.	బ్యాంక్రప్టసీ ట్రస్టీగా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ యొక్క పేరు & రిజిస్ట్రేషన్ నంబరు	ఎం. మధుసూధన రెడ్డి Reg.No. IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427 AFA No. AA1/11427/02/291024/106193 వాలిడేటెడ్ తేది: 29.10.2024.
6.	బోర్డుతో రిజిస్టరైన బ్యాంక్రప్టసీ ట్రస్టీ యొక్క చిరునామా& ఇ-మెయిల్.	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్‌ఎస్ఆర్ ఇడెన్ రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్- 500034, Email: mmreddyandco@gmail.com మొబైల్ నం. 9848271555.
7.	బ్యాంక్రప్టసీ ట్రస్టీతో సంప్రదింపుల కొరకు వినియోగించు చిరునామా& ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్‌ఎస్ఆర్ ఇడెన్ రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, E-mail:- irppgchadalavada@gmail.com

తప్పుడు లేదా తప్పుత్రోవ పట్టించు క్లెయింలు సమర్పించిన, ఇన్సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని ఇతర వర్తించు చట్టాల యొక్క నియమాలతో అనుసరించి జరిమానాలు, లేదా జైలు శిక్షకు గురికాగలరు.

తేది: 21.01.2024
ప్రదేశం: హైదరాబాద్

మలిగి మధుసూధన రెడ్డి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ

నేవీ ఆయుధ డిపో వద్దే..వద్దు

- రెండోసారి గ్రామ సభను అడ్డుకున్న గిరిజనులు
- మళ్లీ వస్తే ఊరుకోబోమని హెచ్చరిక

ప్రజాశక్తి - జీలుగుమిల్లి (ఏలూరు జిల్లా)

గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న గిరిజన సంఘాల నేతలు

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని వంకవారిగూడెం పంచాయతీ పరిధిలో నేవీ ఆయుధ సామగ్రి డిపో ఏర్పాటుకు సంబంధించి అధికారులు రెండోసారి నిర్వహించిన గ్రామసభను గ్రామస్తులు అడ్డుకున్నారు. గతంలో ఒక్కసారి గ్రామసభ ఏర్పాటు చేయగా పంచాయతీ పరిధిలోని ఐదు గ్రామాల ప్రజలు వ్యతిరేకించి తీర్మానం రాసిచ్చారు. ప్రభుత్వం మొండిగా శనివారం వంకవారిగూడెం పంచాయతీ వద్ద మరోసారి గ్రామ సభ నిర్వహణకు యత్నించడంతో ఆ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ కుంజా పార్వతి అధ్యక్షతన చేపట్టిన సభకు జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి తహశీల్దార్లు స్లీవజోజి, సుందర్‌సింగ్, సిబ్బంది హాజరయ్యారు. గతంలో ఆయుధ డిపోకు వ్యతిరేకంగా తీర్మానం చేసినా మళ్లీ గ్రామ సభ ఏమిటంటూ గ్రామస్తులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసి సభను అడ్డుకున్నారు. దీంతో అధికారులు అక్కడ నుంచి వెనుదిరిగే ప్రయత్నం చేశారు. అధికారుల కారుకు గిరిజనులు అడ్డంగా కూర్చుని నిరసన తెలిపారు. ఆయుధ డిపోను వ్యతిరేకిస్తున్నట్లు రాతపూర్వక తీర్మానంపై తహశీల్దార్లు కూడా సంతకం చేసి సంబంధిత కాపీని తమకు ఇస్తేనే వెళ్లనిస్తామని అక్కడే భీష్మించారు. పోలీసులు గిరిజనులకు సర్దిచెప్పే ప్రయత్నం చేయడంతో తాము అధికారులను వ్యతిరేకించడం లేదని, ఆయుధాల డిపోను మాత్రమే వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. తహశీల్దార్ సుందర్‌సింగ్ మాట్లాడుతూ.. గ్రామస్తుల అభిప్రాయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. నేవీ ఆయుధ సామగ్రి డిపోను ఐదు గ్రామాల ప్రజలు వ్యతిరేకిస్తున్నట్లు తీర్మానం రాసి దానిపై రెవెన్యూ అధికారులు సంతకాలు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించాలని, అదే కాపీని తమకు ఇవ్వాలని గిరిజనులు డిమాండ్ చేశారు. దీంతో గ్రామ సభ మినిట్స్ బుక్‌లో ఆయుధ డిపోను గ్రామస్తులంతా వ్యతిరేకించినట్లు నమోదు చేసి గ్రామ సర్పంచ్, తహశీల్దార్లు సంతకాలు చేయడంతో వారు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు తెల్లం రామకృష్ణ, తెల్లం దుర్గారావు, కోర్స వెంకటేశ్వరరావు, మడకం వెంకటేశ్వరావు, రాముడు, కె.దావీదు, మడకం శేషగిరి, గిరిజన మహిళలు పాల్గొన్నారు.

మహాసభలో మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు

పాలకుల విధానాలతో చేనేత రంగం కుదేలు

- ఎపి చేనేత రాష్ట్ర మహా సభలో ముప్పాళ్ల

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

దేశంలో వ్యవసాయం తరువాత అతిపెద్ద రంగమైన చేనేతను పాలకుల విధానాలతో నిరాదరణకు గురై కునారిల్లుతోందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని మార్కండేయ కల్యాణ మండపంలో చేనేత నాయకులు చిమ్మన నాగభూషణం, అందే నరసింహారావు ప్రాంగణంలో రెండు రోజుల పాటు జరగనున్న ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం 13వ రాష్ట్ర మహాసభ శనివారం ప్రారంభమైంది. తొలుత చేనేత కార్మిక సంఘం జెండాను సామాజిక హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు జెవివి సత్యనారాయణమూర్తి ఆవిష్కరించారు. సభ ప్రారంభానికి ముందు ఎన్ఆర్ఐ వై జంక్షన్‌లోని నేతన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టా హేమ సుందర్‌రావు, సహాయ కార్యదర్శి పామిశెట్టి గోవిందు, గోట్టిముక్కల లక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో ముప్పాళ్ల నాగేశ్వరరావు ప్రసంగించారు. దేశంలో సుమారు 7 కోట్ల మంది చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, ఇటువంటి రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించడం శోచనీయమని అన్నారు. చేనేతను పరిరక్షించుకోవడం కోసం అనేక పోరాటాలను నిర్వహించి 11 రకాల రిజర్వేషన్లను సాధించుకున్నామని, మోడీ అధికారం చేపట్టిన తర్వాత వాటిని రద్దు చేశారని తెలిపారు. రాష్ట్రంలో లక్షా 50 వేల మగ్గాలున్నాయని, వీటిపై లక్షలాది మంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరారు. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ మహాసభకు సౌహార్ద సందేశాన్నిస్తూ బిజెపి ప్రభుత్వం చేనేత పరిశ్రమను దెబ్బతీసే విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో కేంద్రాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా వివర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు బండారు ఆనందప్రసాద్, రాష్ట్ర అధ్యక్షులు ఇనమాల శివరాం ప్రసాద్, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు జొన్నాదుల వరప్రసాద్ సభలో ప్రసంగించారు.



పుస్తకావిష్కరణ
విప్లవ సారథి లెనిన్ జీవితం - కృషి
కామ్రేడ్ లెనిన్
శత వర్ధంతి
సందర్భంగా
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
ప్రజాశక్తి బుక్‌హౌస్ సంయుక్తంగా
వెల : 150/-
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ప్రజాశక్తి బుక్‌హౌస్
వివరాలకు : 8331012030, 9490099057

క్యాలండర్ ఆవిష్కరణ


1924 జనవరి 21
2024 జనవరి 21
కామ్రేడ్ లెనిన్
శత వర్ధంతి
సందర్భంగా
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
ప్రజాశక్తి బుక్‌హౌస్ సంయుక్తంగా
క్యాలండర్ ఆవిష్కరణ
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ప్రజాశక్తి బుక్‌హౌస్
వివరాలకు : 8331012030, 9490099057
PSBH



లెనిన్ శత వర్ధంతి
సందర్భంగా
ప్రజాశక్తి ప్రచురించిన గ్రంథాలు 30% తో ప్రత్యేక తగ్గింపు
జనవరి 21 నుండి ఫిబ్రవరి 21 వరకు

1. మహిళల ఉద్ధరణ - వి.ఐ.లెనిన్ 80/-
2. మార్క్సిజం - మూడు మూలాధారాలు - మూడు భాగాలు - వి.ఐ.లెనిన్ 50/-
3. సామ్రాజ్యవాదం - పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ - వి.ఐ.లెనిన్ (ప్రభాత్ పట్నాయక్ ముందుమాటతో) 60/-
4. రష్యన్ సోషల్ డెమాక్రాట్ల కర్తవ్యాలు - వి.ఐ.లెనిన్ 20/-
5. 1905: రష్యా తొలి విప్లవం - రక్తసిక్త ఆదివారం - వి.ఐ.లెనిన్ 25/-
6. లెనిన్ సంకలిత రచనలు - 8 భాగాలు ఒక్కో సంపుటం 50/-
7. నీలం నోట్‌బుక్ (లెనిన్ ప్రవాస జీవితం) - ఇమ్మాన్యూల్ కజకేవిచ్ 150/-
8. లెనిన్ కావ్యం - మయకోవస్కి (అనువాదం : మహాకవి శ్రీశ్రీ) 30/-
9. రెడ్ అక్టోబర్ - రష్యన్ విప్లవం - ఇర్ఫాన్ హబీబ్ తదితరులు (అక్టోబర్ విప్లవం శతజయంతి సందర్భంగా) 150/-
10. విముక్తికి బాటలు వేసిన విప్లవం - ఐజాజ్ అహ్మద్ తదితరులు (అక్టోబర్ విప్లవం శతజయంతి సందర్భంగా) 75/-
11. లెనినిజం - పునాదులు - స్టాలిన్ 130/-
12. బోల్షివిక్ పార్టీ సంగ్రహ చరిత్ర (1938లో సిపిఎస్‌యు ఆమోదించింది) 250/-
13. సిపిఐ (ఎం) దృష్టిలో స్టాలిన్ పాత్ర 75/-
14. గతితార్కిక - చారిత్రక భౌతికవాదం - స్టాలిన్ 30/-
15. స్టాలిన్ యుగం - అన్నా లూయీ స్ట్రాంగ్ 40/-
16. రష్యన్ విప్లవం - అదెలా జరిగింది? 80/-
17. విప్లవ సందేశం - ప్రిన్స్ క్రోపాట్కిన్ 25/-
18. సోషలిజం కోసం ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం - ఓ విహంగ వీక్షణం - ఆర్. అరుణ్ కుమార్ 80/-
19. ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం దాని పరిణామం - చంద్రపుల్లారెడ్డి, మానికొండ సుబ్బారావు 250/-

PSBH ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీల్లో
వివరాలకు : 9490099057, 9490099061

సంపాదకీయం

ఓటు మన అస్తిత్వం

ఏ ప్రజాస్వామ్య దేశంలోనైనా ఓటు పౌరుడి అస్తిత్వానికి ప్రతీక. ఆ దేశ స్థితిగతులను ప్రభావితంచేసే శక్తి ఓటుకుంది. 'ప్రజాస్వామ్యం వర్థిల్లాలంటే ప్రతి పౌరుడు తన అంతరంగంలో ప్రజాస్వామిక సంస్కారాన్ని అలవరుచుకోవాలి. ప్రజాస్వామ్య సంస్కారం బయట ఎక్కడి నుంచో వచ్చింది కాదు, మనలో నుంచే వచ్చింది' అంటాడు గాంధీజీ. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే..ఆ ప్రజాస్వామ్యాన్ని సరైన దిశలో నడిపించగల ప్రజాప్రతినిధులను ఎన్నుకునే బాధ్యత, హక్కు తమదేనని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల మనోభావాలను ప్రకటించే ఆయుధం ఓటు. ఇది భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు. 'ఓటు అనే ఆయుధంతో/ పోరాడుతావో/ నోటు అనే వ్యసనంతో/ మరణిస్తావో'నని ఓ కవి అన్నట్టు-ఆ ఓటు.. నోటుకు లొంగిపోతే ప్రజలు ప్రశ్నించేతత్వాన్ని కోల్పోయే పరిస్థితి ఎదురవుతుంది. భారత రాజ్యాంగంలోని 324 అధికరణం ద్వారా కల్పించిన ఈ సార్వత్రిక ఓటు హక్కు 1950 నుంచి అమల్లోకి వచ్చింది. ఓటుకున్న ప్రాధాన్యతను, విలువను దేశ ప్రజలందరికీ తెలియజెప్పేందుకు, అర్హులైన యువతీయువకులను ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించేందుకు ప్రతి ఏడాది జనవరి 25న 'జాతీయ ఓటర్ల దినోత్సవం' నిర్వహిస్తారు.

ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గతేడాది నుంచీ ఓటర్ల జాబితా సవరణలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బోగస్ ఓట్లు చర్చనీయాంశంగా మారింది. మృతులు, వలస వెళ్ళిన వారి ఓట్లు తొలగించకపోవడం, ఇతర ప్రాంతాల వారి పేర్లు జాబితాలో నమోదు చేయడం, ఒకే ఇంటి నెంబరులో పది-ఇరవై మంది కంటే మించి ఓటర్లు వుండడం వంటి అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయి. తిరుపతి ఉపఎన్నికలో 30 వేలకు పైగా ఓటర్ గుర్తింపు కార్డులు ఆనాడు ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన ఐఎఎస్ ఆఫీసర్ ఐడీ నుంచే డౌన్‌లోడ్ అయినట్టు నిర్ధారణ అవడంతో ఎన్నికల సంఘం సదరు అధికారిని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఓట్ల తొలగింపునకు భారీ ఎత్తున దరఖాస్తులు రావడమే దీనికి కారణం. సాధారణంగా ఎవరైనా వ్యక్తి మరణిస్తేనో, ఇతర ప్రాంతాలకు వెళితేనో ఓటు హక్కును తొలగించాలని ఫారం-7 దరఖాస్తులు సమర్పిస్తారు. అయితే, ఇటీవల ప్రత్యర్థి పార్టీలకు చెందిన వారి ఓట్లను తొలగించేందుకు భారీగా ఫారం-7 దరఖాస్తు చేసినట్లు తీవ్ర ఆరోపణలొచ్చాయి. అన్నిరకాల ఎన్నికల్లోనూ ఈ బోగస్ ఓట్లు నమోదవుతున్నాయి. దీనిపై అధికార, ప్రధాన ప్రతిపక్షం ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడమూ పరిపాటిగా మారింది. రాజ్యాంగ స్ఫూర్తికి భంగం కలిగించే విధంగా బోగస్ ఓట్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఏదిఏమైనా ఎన్నికలకు ప్రాథమిక ఆధారం ఓటర్ జాబితా. అది తప్పుల తడికగా వుంటే జరిగే ఎన్నిక కూడా అలాగే వుంటుంది. అయోగ్యులు అందలం ఎక్కడానికి అది తొలి మెట్టు అవుతుంది. కాబట్టి ఓటరు జాబితా ప్రక్షాళన జరిగితీరాలి. అర్హులందరూ జాబితాలో వుండేట్లు, అనర్హులు ఒక్కరు కూడా లేకుండా ఓటరు జాబితాలను పకడ్బందీగా రూపొందించడం ఎన్నికల కమిషన్ బాధ్యత. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తించాలి.

'కూటికి గుడ్డకున్ ప్రజలు, కొంగరవోవుచుండ నీటుగా/ మోటారూబండ్లపై నగదు మూటలతో కలవారి వోటు భి/ క్షాటన సాగుచున్నయది జాగ్రత! దేశ నివాసులారా! మీ/ యోటులు స్వీయభారత సముజ్వల గాత్రికి సూత్ర బంధముల్' అంటాడు జాషువా. అయోగ్యులకు ఓటు వేస్తే దేశాన్ని సమస్త కష్టాలకు గురిచేస్తారని 60వ దశకంలోనే ఆయన హెచ్చరించాడు. క్రియాశీలకంగా పాల్గొనాల్సిన యువత.. రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. సాధారణ ఎన్నికల్లో యువత ఓటింగ్ శాతం గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లో తక్కువ ఉంటోంది. చదువుకున్న వారు ఓటింగ్‌పై ఆసక్తి చూపడం లేదు. 'మీకు ఓటు హక్కు ఇచ్చింది రాజులా బతకమని, బానిసలా బతకమని కాదు' అంటారు అంబేద్కర్. 'ప్రతి ఓటును లెక్కించడం, ఏ ఒక్క ఓటరును వదిలిపెట్టకూడదు' అన్న థీమ్‌తో ఈ ఏడాది నిర్వహించే ఓటర్ల దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. పాత, కొత్త ఓటర్లు ముసాయిదాలో తమ ఓటును సరిచూసుకోవాలి. రాజ్యాంగం ఇచ్చిన హక్కును సద్వినియోగం చేసుకోవాలి. 'జాగ్రత్త/ ప్రతీ ఓటూ/ ఒక పచ్చి నెత్తురు మాంసం/ చూస్తూ చూస్తూ వేయకు ఎదో గద్దకు/ అది కేవలం కాగితం మీద గుర్తు కాదు/ జీవితం కింద ఎర్తు' అంటాడు అలిశెట్టి ప్రభాకర్. విచక్షణతో ఓటు వేస్తేనే ప్రజాస్వామ్యం మనగలుగుతుంది.

మహనీయుల మాట

నేడు నిజమైన సాంస్కృతిక కార్యకలాపాలకు దూరం చేయబడిన లక్షలాది మంది కార్మికుల్లో విజ్ఞానతృష్ణ విపరీతంగా వుంది. వైద్యం కోసం ఆరాటం వుంది. సోషలిజంలో మాత్రమే వారి ఈ కోర్కెలన్నీ నెరవేరతాయి.

- రాల్ఫ్ ఫాక్స్,

ప్రసిద్ధ రచయిత, పాత్రికేయుడు.

పార్టీ నిర్మాణం - లెనిన్ విప్లవ సిద్ధాంతం

సందర్భం

ప్రకాశ్ కరత్



లెనినిస్టు పార్టీ సిద్ధాంత సారం కేంద్రీకృత ప్రజాస్వామ్యం. ఒక విప్లవ పార్టీ పనిచేసే నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా కేంద్రీకృతం, ప్రజాస్వామ్యం కలగలుపుతో ఏర్పడిన చట్రం ఇది. కేంద్రీకృత ప్రజాస్వామ్యం అనేది కేవలం నిర్మాణ అంశం మాత్రమే కాదు, కమ్యూనిస్ట్ పార్టీకి అది పునాది అంశం. పెట్టుబడిదారీ విధానం లోపలే పని చేద్దామనుకునే సోషల్ డెమొక్రటిక్ పార్టీలకు విప్లవకర పార్టీ నిర్మాణ పద్ధతుల అవసరం ఉండదు. ఆ కారణంగా వారికి కేంద్రీకృత ప్రజాస్వామ్యమంటే గిట్టదు. పెట్టుబడిదారీ విధానాన్ని, పాలక వర్గాల వ్యవస్థను కూలదోసి దాని స్థానంలో తప్పనిసరిగా సోషలిజాన్ని స్థాపించాలనుకునే కమ్యూనిస్టు పార్టీ, శక్తివంతమైన రాజ్యాన్ని, దాని అధిపత్య పాలక వర్గాలకు వ్యతిరేకంగా రాజకీయ, సైద్ధాంతిక, సంస్థాగత పోరాటంలో అన్నివిధాలా సన్నద్ధమైన సంస్థగా వుండాలి.

ఒక విప్లవకర పార్టీకి ఉండాల్సిన మార్క్సిస్టు సిద్ధాంతం, ఆచరణను ముందుకు తీసుకుపోవటంలో లెనిన్ చేసిన కృషి చాలా ప్రాముఖ్యత కలిగివున్నది. రష్యా విప్లవ కాలంలో లెనిన్ తన సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టడానికి చాలా కష్టపడ్డాడు. కేంద్రీకృత ప్రజాస్వామ్యం పునాదులపై కమ్యూనిస్టు పార్టీని నిర్మించటంలో లెనిన్‌ది ప్రత్యేక స్థానం. లెనిన్ దృష్టిలో పార్టీ నిర్మాణం విప్లవ సిద్ధాంతంలో అంతర్భాగం. 'ఏమి చేయాలి?' అనే చిన్న పుస్తకంలో "విప్లవ సిద్ధాంతం లేకుండా విప్లవం ఉండదు" అని నొక్కిచెప్పాడు. 1902లో ప్రచురితమైన ఈ పుస్తకంలో సరైన పార్టీ మాత్రమే విప్లవ సిద్ధాంతాన్ని విప్లవోద్యమంగా మలచగలదని విశదీకరించి చెప్పాడు. లెనిన్ ప్రకారం "అధికారం కోసం జరిగే పోరాటంలో కార్మిక వర్గానికి పార్టీ తప్ప మరొక ఆయుధం లేదు. "విప్లవ పార్టీకి అనుగుణమైన పార్టీ నిర్మాణం రూపొందించి, సుస్థిర పరచటానికి 1900-1906 మధ్య కాలంలో లెనిన్ రష్యన్ సోషల్ డెమొక్రటిక్ లేబర్ పార్టీలో అంతర్గత పోరాటం సాగించాడు. ఆ కాలంలో, జర్మనీ సోషల్ డెమొక్రటిక్ పార్టీ కార్మికవర్గ పార్టీగా అభివృద్ధి అయి, యూరోపు లోని కార్మిక వర్గ పార్టీలకు ఒక నమూనాగా వుండింది. తరువాతి కాలంలో రష్యన్ సోషల్ డెమొక్రటిక్ లేబర్ పార్టీ బోల్షివిక్, మెన్షివిక్ పార్టీలుగా చీలిపోయింది. ఈ చీలికకు దారితీసిన ముఖ్య కారణాలలో ఒకటి పార్టీ వ్యవస్థ ఎలా వుండాలి అనేది సభ్యత్వానికి సంబంధించినది.

వర్గ చైతన్యం

చివరికి, లెనిన్ ఆలోచనా దృక్పథం బోల్షివిక్ పార్టీ నిర్మాణంలో కనపడుతుంది. రష్యా కార్మికవర్గ ఉద్యమంలోని ఆర్థికవాదులపై లెనిన్ తన మొదటి పోరాటాన్ని ఎక్కుపెట్టాడు. పార్టీ నిర్వహణకు ఆర్థిక పోరాటం, ట్రేడ్ యూనియన్ ఉద్యమం సరిపోతుందనేది ఆర్థికవాదుల వాదన. సద్యోజనితంగా (స్పాంటేనియస్) ఉద్భవించే కార్మిక పోరాటాలపై ఆర్థికవాదం ఆధారపడటాన్ని వ్యతిరేకిస్తూ లెనిన్ పోరాడాడు. దోపిడీ, పని పరిస్థితులకు ప్రాథమిక ప్రతిచర్యగా ఆర్థిక పోరాటాలు (ట్రేడ్ యూనియన్ పోరాటాలు) జరుగుతాయి. ఇటువంటి సద్యోజనిత పోరాటాలు ట్రేడ్ యూనియన్ చైతన్యాన్ని మాత్రమే అభివృద్ధి చేస్తాయి. "ప్రపంచంలోని అన్ని దేశాల చరిత్రను పరికిస్తే కనపడేది కార్మిక వర్గం కేవలం తన సొంత కృషి ద్వారా అభివృద్ధి చేయగలిగింది ట్రేడ్ యూనియన్ చైతన్యాన్ని మాత్రమే" అని లెనిన్ రాశాడు. "పిండ దశలో" వుండే చైతన్యం ఇది. లెనిన్ ఇంకా ఈ విధంగా చెప్పాడు... "విప్లవకారులతో నిండిన శక్తియుతమైన సంస్థ పోరాటాలకు నాయకత్వం వహించకపోతే సద్యోజనితంగా ఉద్భవించే కార్మికవర్గ పోరాటాలు అసలైన "వర్గపోరాటాలు"గా మారవు. చైతన్యానికి సంబంధించిన అంశంపై వాదిస్తూ లెనిన్, సోషలిస్టు చైతన్యం లేక వర్గచైతన్యం అనేది "బయట నుంచి" చొప్పించబడుతుందనే మరొక ముఖ్యమైన అంశాన్ని ప్రస్తావించారు. కమ్యూనిస్టు ప్రణాళికలో చెప్పిన "ప్రతి వర్గ పోరాటం ఒక రాజకీయ పోరాటమే" అన్నదానిని లెనిన్ నొక్కి చెప్పాడు. మార్క్సిజం పునాదిగా వున్న పార్టీయే కార్మిక శ్రేణులలో వర్గచైతన్యం కలిగించగలిగిన "బయట నుండే" సంస్థ.

నాయకత్వ పాత్ర

లెనిన్ ఆలోచనలో, సోషల్ డెమొక్రటిక్ పార్టీ కార్మికవర్గ పార్టీ కనుక కార్మికుల చైతన్య స్థాయి, నిబద్ధతకు సంబంధం లేకుండా అందరినీ చేర్చుకునే పార్టీగా వుండకూడదు. కార్మికవర్గంలో ముందుండి నడిపే పార్టీ దళాన్ని 'అగ్రగామి' దళంగా లెనిన్ పేర్కొన్నాడు. ఎక్కువ చైతన్య స్థాయి, మిలిటెంట్ కార్మికులను పార్టీ సభ్యులుగా చేర్చుకోవాలని ఇది సూచిస్తున్నది. వీరు కార్మికులలోనూ, ప్రజల్లోనూ పార్టీ సంఘాల ద్వారా పని చేయాలి. వృత్తి విప్లవకారుల సంఘంగా పార్టీ ఉండాలి అని లెనిన్ అన్నాడు. "విప్లవ కార్యక్రమాలు వృత్తిగా స్వీకరించిన ఉత్తమోత్తములతో కూడిన విప్లవకారుల సంస్థగా పార్టీ ఉంటుంది." అగ్రగామి నాయకత్వం వృత్తి విప్లవకారులతో కూడి ఉండాలనే లెనిన్ డిమాండ్ పరిస్థితుల అవసరాన్ని బట్టి నిర్దేశించినది. 1905లో విప్లవం సంభవించిన వెంటనే వేలాదిమంది చైతన్యవంతులైన మిలిటెంట్ కార్మికులను పార్టీలో చేర్చుకోవటానికి అంతులేని అవకాశాలు కనిపించాయి. విప్లవ పోరాటం సోషల్ డెమొక్రటిక్ చైతన్యంతో కూడిన కార్మికులను అనేకమందిని తయారుచేసిందని లెనిన్ గమనించాడు. ఆనాటి నుండి అభివృద్ధి చెందుతూ వస్తున్న బోల్షివిక్ పార్టీ వివిధ స్థాయిలలో దృఢమైన వృత్తి విప్లవకారులను కలిగివుంది. వీరితో పాటు పూర్తికాలం కార్యకర్తలు గాని శ్రామిక రంగానికి చెందిన సభ్యుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. కార్మిక వర్గంలో ముందుండి నడిచే దళంతో కూడినదే పార్టీ అని అగ్రగామి అనే భావనకున్న అర్థం. "అత్యంత అభివృద్ధికర సిద్ధాంతం కలిగివున్న పార్టీ మాత్రమే పోరాడే అగ్రగామి పాత్రను నెరవేర్చగలదు" అని లెనిన్ స్పష్టం చేశాడు.

కమ్యూనిస్టుల పాత్రను 'కమ్యూనిస్ట్ మేనిఫెస్టో' ఈ విధంగా నిర్వచించింది. "కార్య రంగంలో కమ్యూనిస్టులు అన్ని దేశాల కార్మిక పార్టీలలో ఇతరులందరి కంటే చైతన్యవంతులుగాను, దృఢ సంకల్పులుగాను పనిచేస్తారు. ఇతరుల్ని కార్యరంగంలోకి తీసుకొచ్చేవారుగా వుంటారు. సిద్ధాంత రంగంలో కూడా వారే ఇతర శ్రామికులకంటే చక్కగా ఆలోచించేవారు. ఏ మార్గంలో కార్మికోద్యమం పురోగమించాలో, విజయ సాధనకేమేమి అవసరమో, ఆ విజయాలవల్ల తుదకు ఎలాంటి సాధారణ ఫలితాలు కలుగుతాయో వారే స్పష్టంగా తెలుసుకోగలిగి వుంటారు. మార్క్స్, ఏంగెల్స్ చారిత్రక 'కమ్యూనిస్టు ప్రణాళిక'లోని వ్యాఖ్యానం నుంచి లెనిన్ 'పార్టీ అగ్రగామి' అనే భావనను తెచ్చాడు. అగ్రగామి అనేది గతితర్కం నుంచి వచ్చిన భావన. రాటుదేలిన కార్మికవర్గ రాజకీయ చైతన్యంగల కార్మికులతో కూడిన పార్టీగా ఉంటుంది. ఈ అగ్రగామి పార్టీ కార్మికవర్గం కోసం పోరాడటం, మద్దతు తెలపటం వరకే కాక, సమాజంలో అణగదొక్కబడిన అన్ని తరగతుల ప్రజల కోసం పోరాడుతుంది. ఇటువంటి అగ్రగామి పార్టీ మాత్రమే వివిధ భాగాలుగా, అనేక పొరలుగా చీల్చబడిన కార్మికవర్గాన్ని ఐక్యం చేసి, కార్మికవర్గ చైతన్యాన్ని కలిగించగలదు. ఇది మాత్రమే కాదు, విప్లవోద్యమంలో మద్దతు ఇచ్చే ఇతర వర్గాలను, తరగతులను సమీకరించి, పోరాటంలో అభివృద్ధి చెందిన తరగతులను తనలోకి ఇముడ్చుకోవటంలో అగ్రగామి పార్టీ అవసరం వుంది.

కేంద్రీకరణ

అగ్రగామి పార్టీ అనేది కేంద్రీకృత పార్టీగా వుండాలి. పార్టీ పైస్థాయి నుంచి కింది దాకా ఒకే పద్ధతిలో కేంద్రీకృత మార్గంలో వ్యవహరించాలి. జార్ నిరంకుశ ప్రభుత్వం కింద వున్న పరిస్థితులను ఎదుర్కోవటానికి రహస్యంగా పనిచేసే ఉద్దేశ్యంతో మాత్రమే కేంద్రీకృత పార్టీ ఉండాలని లెనిన్ అనుకోలేదు. ఒక కేంద్రీకృత పార్టీ నాయకత్వం కింద రాజకీయంగా ఏకీకృత పార్టీని అందించటమే కేంద్రీకృత పార్టీ ఉద్దేశం. పార్టీ రాజకీయ-సంస్థాగత నిర్మాణంలో కేంద్రీకరణ సాధించటానికి స్థానిక ప్రచురణలు కాక, ఒక అఖిల రష్యా దినపత్రిక వుండాల్సిన అవసరాన్ని లెనిన్ నొక్కి చెప్పాడు. "ఒక దినపత్రిక సమిష్టి ప్రచారకుడు, సమిష్టి ఆందోళనకారుడు మాత్రమే కాక, ఒక సమిష్టి నిర్మాణదక్షుడు కూడా" అని లెనిన్ విశదీకరించాడు. లెనిన్ దృష్టిలో, సకల కేంద్రీకృత వనరులతో శక్తివంతంగా వుండే పెట్టుబడిదారీ రాజ్యాన్ని ఎదుర్కోవాలంటే ఒక కేంద్రీకృత పార్టీ ఉండటం తప్పనిసరి అవసరం.

పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యం

పార్టీ కేంద్రీకృత సూత్రానికి పార్టీలోని అన్ని స్థాయిలలో ప్రజాస్వామ్య ఆచరణను జత కలపటం జరిగింది. 'ఏమి చేయాలి?' అనే పుస్తకం రాస్తున్న సమయంలో రాజ్యం యొక్క అణచివేత తీవ్ర స్థాయిలో ఉండటంతో, పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యాన్ని ఆచరించటం, అన్ని స్థాయిలలో ఎన్నికలు జరపటం సాధ్యం కాలేదు. దానితో, కేంద్రీకృత సూత్రం ఆధిపత్యం చెలాయించింది. కానీ, 1905 విప్లవం తరువాత, అత్యధిక స్థాయిలో రాజకీయ స్వేచ్ఛ వున్నప్పుడు, పార్టీలోని అన్ని స్థాయిలలో పార్టీ నిబంధనావళి చెప్పిన ఎన్నిక సూత్రాన్ని అమలు చేయాలని లెనిన్ పిలుపునిచ్చాడు. కేంద్రకమిటీ అధికారం తగ్గించి, కింది స్థాయిల కమిటీలకు ఎక్కువ స్వయంప్రతిపత్తిని ఇచ్చాడు. 1906లో రష్యా సోషల్ డెమొక్రటిక్ పార్టీ నాలుగో మహాసభ నాటికి కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాన్ని అందరూ అంగీకరించారు. దానిని పార్టీ నియమాలలో చేర్చారు. కేంద్రీకృత ప్రజాస్వామ్యం అంటే పార్టీ కమిటీలలో విస్తృత చర్చ జరపటం, చర్చ తరువాత తీసుకున్న నిర్ణయాన్ని, ఐక్యంగా అమలు చేయటం. లెనినిస్టు భావనలో పార్టీ ఒక సైనిక సమూహం కాదు. పార్టీలో సిద్ధాంతం, ఆచరణపై ఆంతరంగిక చర్చలకు, వాదనలకు తావు లేకుండా చేయటం కాదు. కేంద్రీకృత ప్రజాస్వామ్యం వాదనలకు, చర్చలకు విస్తృత అవకాశం కలిగిస్తూ, కేంద్రీకృత రాజకీయ వైఖరితో పోరాటంలో ఐక్యత కలిగివుండటం.

కేంద్రీకృత ప్రజాస్వామ్యం

లెనినిస్టు పార్టీ సిద్ధాంత సారం కేంద్రీకృత ప్రజాస్వామ్యం. ఒక విప్లవ పార్టీ పని చేసే నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా కేంద్రీకృతం, ప్రజాస్వామ్యం కలగలుపుతో ఏర్పడిన చట్రం ఇది. కేంద్రీకృత ప్రజాస్వామ్యం అనేది కేవలం నిర్మాణ అంశం మాత్రమే కాదు, కమ్యూనిస్ట్ పార్టీకి అది పునాది అంశం. పెట్టుబడిదారీ విధానం లోపలే పని చేద్దామనుకునే సోషల్ డెమొక్రటిక్ పార్టీలకు విప్లవకర పార్టీ నిర్మాణ పద్ధతుల అవసరం ఉండదు. ఆ కారణంగా వారికి కేంద్రీకృత ప్రజాస్వామ్యమంటే గిట్టదు. పెట్టుబడిదారీ విధానాన్ని, పాలక వర్గాల వ్యవస్థను కూలదోసి దాని స్థానంలో తప్పనిసరిగా సోషలిజాన్ని స్థాపించాలనుకునే కమ్యూనిస్టు పార్టీ, శక్తివంతమైన రాజ్యాన్ని, దాని అధిపత్య పాలక వర్గాలకు వ్యతిరేకంగా రాజకీయ, సైద్ధాంతిక, సంస్థాగత పోరాటంలో అన్నివిధాలా సన్నద్ధమైన సంస్థగా వుండాలి. అటువంటి పార్టీ నిర్మాణం పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలలో పోరాడేందుకు సమాయత్తం కావడానికి మాత్రమే పరిమితం కారాదు. అది సుస్థిరంగా, పది కాలాలపాటు మనగలగాలంటే ఈ బూర్జువా రాజ్య ఆధిపత్య చట్ర పరిధిలోనే అందుబాటులో వున్న ప్రజాస్వామిక హక్కులను, సంస్థలను నిర్వహించడం లోను ఉపయోగించుకోవడం పైన ఆధారపడి వుంది. అయితే ఇక్కడ కీలకమైన ప్రశ్న కార్మిక వర్గాన్ని, విప్లవ ప్రజానీకాన్ని సంఘటిత పరచి, విప్లవోద్యమానికి నాయకత్వం వహించటానికి పార్టీ సన్నద్ధంగా ఉన్నదా లేదా అన్నదే?

విప్లవోద్యమాన్ని రూపొందించి, అభివృద్ధి చేసే పార్టీని నిర్మించాలనేది లెనిన్ ఊహ. అందుకోసం కార్మిక వర్గంలో అభివృద్ధి చెందిన తరగతులను పార్టీలోకి చేర్చుకుని, వారిలో రాజకీయ చైతన్యం కలిగించి, అగ్రగామిగా ఉపయోగ పెట్టుకునే ప్రాముఖ్యత గురించి లెనిన్ మరీమరీ చెప్పాడు. అటువంటి పార్టీ వర్గ పోరాటాలు, ప్రజా ఉద్యమాల ద్వారా ఉక్కులాగా తయారై, అన్ని పరిస్థితులలోనూ, అంటే చట్టబద్ధ, పాక్షిక చట్టబద్ధ, చట్టవిరుద్ధ పరిస్థితులలో పనిచేయగలగాలి. వర్గ రాజకీయాల ఆపత్కాల పరిస్థితులలో పోరాట రూపాలను మార్చగల సామర్థ్యం పార్టీకి వుండాలి. మార్క్సిజం, వర్గ పోరాటాలు పునాదిగా వున్న పార్టీకి కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రం చక్కగా సరిపోతుంది. వర్గపోరాటం ఒక సామూహిక చర్య. కేంద్రీకృత ప్రజాస్వామ్యం సమిష్టిగా నిర్ణయాలు చేయటాన్ని, సమిష్టిగా కార్యక్రమాలు చేయటాన్ని ప్రోత్సహిస్తుంది. అది స్వతంత్ర ఆలోచనను, పోరాటంలో ఐక్యతను అనుమతిస్తుంది

20వ శతాబ్దం రెండవ భాగంలో విప్లవాలు జరగని కాలంలో అనేక కమ్యూనిస్టు పార్టీలు పనిచేస్తున్నాయి. 21వ శతాబ్ది తొలి రెండు దశాబ్దాలలో ఈ పరిస్థితి ఇంకా స్పష్టమైంది. అయితే, ఈ కమ్యూనిస్టు పార్టీలు కేంద్రీకృత ప్రజాస్వామ్యానికి కట్టుబడి పనిచేస్తుండటంతో ఉనికిలో ఉండగలిగాయి. సైద్ధాంతిక-రాజకీయ లోపాలు, పొరపాట్లు ఏమైనప్పటికీ, కేంద్రీకృత ప్రజాస్వామ్యం వాటిని విప్లవ పార్టీగా సజీవంగా ఉంచింది. కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని విడిచిపెట్టిన పార్టీలు కమ్యూనిస్టు పార్టీలుగా అంతమై పోవటమో లేక విచ్ఛిన్నమై పోవటమో జరిగాయి. దీనికి చక్కని ఉదాహరణ, ఇటలీ కమ్యూనిస్టు పార్టీ. ఇటలీ కమ్యూనిస్టు పార్టీ 80వ దశకం దాకా, సోషలిస్టు దేశాలకు వెలుపల వున్న అతి పెద్ద కమ్యూనిస్టు పార్టీ. ఈ పార్టీ సోవియట్ యూనియన్ పతనానికి చాలా ముందే కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాన్ని వదులుకోవటంతో మొదలైన ప్రయాణం, చివరికి మార్క్సిజాన్ని కాదనుకోవటంతో ముగిసింది. 20వ శతాబ్దంలో వచ్చిన విప్లవాల చారిత్రక అనుభవం లెనిన్ యొక్క పార్టీ సిద్ధాంతం, కేంద్రీకృత ప్రజాస్వామ్య ఆచరణ సరైనవని రుజువు చేస్తున్నాయి.

1964లో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఏర్పడిన నాడు, అది ఎత్తుగడల పంథాని, పార్టీ కార్యక్రమాన్ని ఆమోదించింది. దానితో పాటు, కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాల ఆధారంగా పార్టీని పునర్నిర్మించాలనే కర్తవ్యాన్ని తీసుకున్నది. ఉమ్మడి పార్టీలో రివిజనిజం కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాన్ని హరించివేసినందువల్ల దాని అవసరం ఏర్పడింది. ఇది ఒక నిరంతర కర్తవ్యం. భారతదేశంలోని నిర్దిష్ట పరిస్థితులలో పార్టీని నిర్మించటంలో కలిగిన అనుభవం కేంద్రీకృత ప్రజాస్వామ్యం పునాదిగా పార్టీ నిర్మాణం కొనసాగించటానికి ప్రయత్నించాలని చెపుతున్నది.

/వ్యాసకర్త సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు/

వ్యాఖ్య

సుబ్రమణ్యం

కారం-వికారం



శ్రమ అన్నా, శ్రామికులు అన్నా ఏవగింపు లేదా చిన్న చూపు ప్రదర్శించడం, ఆకర్షణీయమైన రీతిలో కార్పొరేట్ల పట్ల భ్రమలు పెంచడం, ఉద్యమాలను అవహేళన చేయడం, కమ్యూనిస్టులను సమాజానికి శత్రువులుగా చిత్రించడం-ఇందులో ఇంతవరకూ పాశ్చాత్య సినిమాలు ముందున్నాయి. ఇప్పుడు తామూ తీసిపోమనే విధంగా తెలుగులో పోటీ పడడానికి కొందరు తయారయ్యారు. 'గుంటూరు కారం' దర్శకుడు కూడా అదే కోవకి చెందుతాడు. ఆర్థిక, సామాజిక, లైంగిక వివక్షతలు సమాజంలో ఎంత పెచ్చుమీరిపోతున్నా, వాటి చాయలు మచ్చుకైనా ఈయనగారి చిత్రాల్లో కనిపించవు. వాటిని చిత్రించడానికి దమ్ము కావాలి. ఆ దమ్ము లేనివారు 'గుంటూరు కారం' తీస్తే ఏమౌతుంది? ఫ్లాప్ మాత్రమే ఔతుంది.

1950 దశకంలో హిందీలో 'ఆవారా' సినిమా పెద్ద సంచలనం కలిగించింది. ఇప్పటి తరాలవారు సైతం ఆ సినిమాను చూస్తే మెచ్చుకుంటారు.

ఆ సినిమాలో ఇతివృత్తం ఏమిటి? ఒక ముద్దాయిని దొంగతనం చేశాడంటూ నిర్ధారించి శిక్ష విధించిన జడ్జిగారు "దొంగ కొడుకు దొంగ కాక ఇంకేమౌతాడు?" అని వ్యాఖ్యానిస్తాడు.

సదరు దొంగ జైలు నుంచి తప్పించుకుని ఆ జడ్జిగారి కొడుకుని ఎత్తుకుపోయి తన వద్దే ఉంచుకుని దొంగగా తయారు చేస్తాడు. చనిపోతూ తాను చేసిన తప్పును ఆ అబ్బాయి దగ్గర చెప్పుకుంటాడు. పరిస్థితుల ప్రభావం వలన మనుషుల వ్యక్తిత్వాలు, సామర్థ్యాలు రూపొందుతాయి తప్ప పుట్టుకను బట్టే మనిషి గొప్పవాడో, మంచివాడో లేక చెడ్డవాడో అయిపోడు-అన్నది 'ఆవారా' సినిమా సందేశం. ఒక శాస్త్రీయమైన భావనను శక్తివంతంగా చెప్పిన సినిమా గనుకనే ఆవారా సినిమాను ఇంకా ఆదరిస్తున్నారు.

కొద్ది కాలం క్రితం "అల వైకుంఠపురంలో" సినిమా వచ్చింది. ఆ సినిమాలో ఒక గుమస్తా భార్య, అతడి యజమాని భార్య ఒకే ఆస్పత్రిలో, ఒకే సమయంలో ప్రసవిస్తారు. ఆ గుమాస్తా తన బిడ్డను యజమాని బిడ్డను మార్చేస్తాడు. పెరిగి పెద్దవాళ్ళైన తర్వాత ఆ యజమానికి పుట్టిన బిడ్డ గుమాస్తా కొడుకుగా పెరిగినా, యజమాని కుటుంబానికి వచ్చిన కష్టాలన్నీ అలవోకగా తీర్చేస్తాడు. గుమాస్తాకి పుట్టిన బిడ్డ యజమాని ఇంట్లో పెరిగినా చేతకానివాడిలాగే ఉండిపోతాడు. పుట్టుకను బట్టి, వంట్లోని డిఎన్ఎ ని బట్టి మనుషుల సామర్థ్యాలు, వ్యక్తిత్వాలు రూపొందుతాయి అన్నది ఈ సినిమా సందేశం. గొప్పవాళ్ళ పిల్లలు గొప్పవాళ్ళే అవుతారు అని చెప్పడం దర్శకుని ఉద్దేశ్యం. "అలాంటి గొప్పవాడికి పుట్టిన నువ్వు గొప్పవాడివే అవుతావు" అని సన్ ఆఫ్ సత్యమూర్తి" సినిమాలో కూడా అనిపిస్తాడు ఇదే దర్శకుడు.

పుట్టుకను బట్టే ఎక్కువ, తక్కువలు ఉంటాయన్నది కులతత్వవాదుల వాదన. మనువాదం కూడా ఆ ప్రాతిపదికనే ఉంటుంది. "పుట్టుకతోటే గొప్పవాళ్ళం మేము" అని విర్రవీగే అగ్రవర్ణ దురహంకారుల ధోరణికి దర్పణం. అయితే శాస్త్రజ్ఞులు అనేక జన్యు పరిశోధనలు చేసి మనుషుల పుట్టుకకు, వారి వారి సామర్థ్యాలకు సంబంధం లేదని తేల్చి చెప్పారు. అందుచేత ఈ "పాపులర్" దర్శకుడు మరియు చతుర సంభాషణల రచయిత అత్యంత చతురతతో అత్యంత పనికిమాలిన చెత్త భావాలను, తిరోగమన దృక్పథాన్ని తన సినిమాల ద్వారా జనాల మెదళ్ళలోకి ఎక్కిస్తున్నాడన్నమాట.

ఇతగాడిదే ఇంకో సినిమా 'జులాయి'. అందులో హీరో ఒక టీచర్ కొడుకు. చాలా త్వరగా గొప్పవాడైపోవాలనుకుని చిక్కుల్లో పడతాడు. వేల కోట్ల రూపాయల స్కామ్ చేసిన విలన్ల భరతం పట్టి ఆ సొమ్మును తిరిగి ఖాతాదారులకు అందజేస్తాడు. అసాధారణ శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తాడు. ఐతే చివరిలో బుద్ధిగా ఒక సాధారణ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా జీవితం ప్రారంభిస్తాడు. అంతే కాదు, వేగంగా ఎదగాలనుకోవడం మధ్య తరగతి యువకులు చేయకూడని పని అని ఇంకొకడికి సలహా కూడా ఇస్తాడు. మళ్ళీ అదే సారాంశం. బలమైన టెక్నిక్‌తో, పంచ్ డైలాగులతో, హాస్యంతో మేళవించి ఈ చెత్త భావాలను సమాజంలోకి పంపించడం ఇతగాడి ప్రత్యేక ప్రతిభ. ఎవరి బతుకులు మారవని ఇతగాడు సందేశం ఇస్తున్నాడో, ఎవరు పుట్టుకతోటే అసమర్థులని చెప్తున్నాడో ఆ తరగతుల ప్రజలే ఇతగాడి సినిమాలను ఆదరిస్తున్నారు. ఇదో విషాద విచిత్రం.

ఇక తానేం చూపించినా, ఏ డైలాగులు పలికించినా ఈ తెలుగు ప్రజలు ఆదరించక ఛస్తారా అన్న ధీమా ఈ పెద్ద మనిషిని ఆవరించినట్టుంది కాబోలు. 'గుంటూరు కారం' సినిమాలో ఏకంగా విలన్లకు మార్క్స్, లెనిన్ పేర్లను పెట్టాడు. అంతర్జాతీయ చారిత్రిక వ్యక్తుల పేర్లను పెట్టడం సినిమాల్లో ఇదే మొదటిసారి కాదు. గతంలో 'హిట్లర్' పేరుతో చిరంజీవి హీరోగా ఒక సినిమా వచ్చింది. హీరో అంటే పడని వ్యక్తులు అతడికి ఆ నిక్‌నేమ్ పెట్టినట్లు చూపించారు. అదే హీరోతో 'స్టాలిన్' అని మరో సినిమా తీశారు. ఈ స్టాలిన్ జనం తరపున నిలబడ్డాడు గనుక వివాదం లేదు. కాని 'గుంటూరు కారం'లో ప్రపంచ శ్రామిక జనావళి విముక్తికి బాటలు వేసిన మహనీయులు మార్క్స్, లెనిన్ పేర్లతో విలన్ల పాత్రలను సృష్టించడం చూస్తే కడుపులో వికారం కలుగుతోంది.

శ్రమ అన్నా, శ్రామికులు అన్నా ఏవగింపు లేదా చిన్న చూపు ప్రదర్శించడం, ఆకర్షణీయమైన రీతిలో కార్పొరేట్ల పట్ల భ్రమలు పెంచడం, ఉద్యమాలను అవహేళన చేయడం, కమ్యూనిస్టులను సమాజానికి శత్రువులుగా చిత్రించడం-ఇందులో ఇంతవరకూ పాశ్చాత్య సినిమాలు ముందున్నాయి. ఇప్పుడు తామూ తీసిపోమనే విధంగా తెలుగులో పోటీ పడడానికి కొందరు తయారయ్యారు. 'గుంటూరు కారం' దర్శకుడు కూడా అదే కోవకి చెందుతాడు. ఆర్థిక, సామాజిక, లైంగిక వివక్షతలు సమాజంలో ఎంత పెచ్చుమీరిపోతున్నా, వాటి చాయలు మచ్చుకైనా ఈయనగారి చిత్రాల్లో కనిపించవు. వాటిని చిత్రించడానికి దమ్ము కావాలి. ఆ దమ్ము లేనివారు 'గుంటూరు కారం' తీస్తే ఏమౌతుంది? ఫ్లాప్ మాత్రమే ఔతుంది.

గుంటూరు కారం చేవ వివక్షతను, అన్యాయాన్ని ఎదిరించి పోరాడే ప్రజా ఉద్యమాల్లో ఉంటుంది. ఎర్ర జెండా రెపరెపల్లో ఉంటుంది. ఆంధ్రలో కమ్యూనిస్టు ఉద్యమానికి పునాది గుంటూరు జిల్లా. జాతీయోద్యమం లోనూ ఆ జిల్లాదే అగ్రస్థానం. "అసలే విశాఖపట్నం వాళ్ళు ! ఉక్కు ముక్కల్తో కొడతారో ఏమిటో !" అని 'శంకరాభరణం' సినిమాలో పొట్టి ప్రసాద్ డైలాగ్ ఒకటుంది. అలాగ, "అసలే గుంటూరు వాళ్ళు!....." ఊరుకుంటారా ?

"మా కథలో మేం సృష్టించే పాత్రలకి మాకు తోచిన పేర్లను పెట్టుకునే స్వేచ్ఛ మాకు లేదా ?" అని అడగవచ్చు. ఆ విధంగా పేర్లు పెట్టడంలో ఔచిత్యం కనుమరుగైతే, నిలదీసే స్వేచ్ఛ కూడా ఉంటుంది కదా !

"కమ్యూనిస్టులు ఇంకెక్కడున్నారండీ! వాళ్ళ పని అయిపోయింది" అని అనుకుంటూ తమకు తాము ధైర్యం చెప్పుకుంటున్న వాళ్ళకి సడెన్‌గా మార్క్స్, లెనిన్ ఎందుకు గుర్తుకొచ్చారో! అలలుగా ఎగిసిపడుతున్న ఎర్ర జెండాల రెపరెపలు భయపెడుతున్నాయా?

ఇతగాడే సంభాషణలు రాసిన సినిమా 'మల్లీశ్వరి'. ఇందులో హీరోయిన్ మీద హత్యా ప్రయత్నం జరిగిన తర్వాత ఆమె లాయర్ "ఈ దాడి సంగతేమో గాని ఆస్తి కేసులో మాత్రం అవతలివాళ్ళు ఓడిపోతున్నారని ఖచ్చితంగా చెప్పగలను" అంటాడు. ఇప్పుడు అదే డైలాగ్‌ను తిప్పి మనమూ "సినిమాలో పేర్ల సంగతేమోగాని, అవతలి వాళ్ళకి కష్టజీవుల పోరాటాలంటే వణుకు ప్రారంభం అయిందని ఖచ్చితంగా చెప్పవచ్చు" అందాం.

★

కోటి అగ్ని కీలలు

కోటి సంతకాలతో
నీ హృదయం కరిగేనా
కోటి హృదయవేదనలు
నీ మనసుకు వినిపించేనా
కోటి ఆకలి కేకలు
నీ చెవికి వినిపించేనా
కోటి రోదనలు
నీ గుండె గ్రహించేనా
కోటి జ్వాలల వెలుగు
నీ నేత్రాలు చూసేనా
కోటి ఆక్రోశపు అరుపులు
నీ కర్ణభేరిని చేరేనా
కోటి కొవ్వొత్తుల వెలుగులు
నీ మనసు చీకటిని ఛేదించేనా
కోటి కలాల గళాల గర్జన
నీ అంతరంగాన్ని మార్చేనా
ఒక్కటి మాత్రం గుర్తుంచుకో
కోటి పిడికిళ్ళు కలిసి
నిను అధికార మదాన్ని కూలుస్తాయి
కోటి అసహనపు చూపులు
నిను నిలువునా దహిస్తాయి
కోటి కార్మికుల నేత్రాలు
కోట్ల అగ్నికీలలై ఎగసి
ఎర్రబావుటా ఎగురవేస్తాయి
తమదే విజయమని
నినదిస్తాయి, నిరూపిస్తాయి
చరిత్ర సాక్షిగా నిలుస్తుంది.

- జంధ్యాల రఘుబాబు,
సెల్ : 9849753298
(అంగన్‌వాడీ సమ్మెకు మద్దతుగా...)

సాధారణ స్థితికి తమ్మినేని

- మెరుగుపడిన ఆరోగ్యం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోగ్యం మెరుగుపడింది. ఆయన సాధారణ స్థితికి చేరుకున్నారు. శనివారం వెంటిలేటర్‌ను తొలగించడంతో సొంతంగానే శ్వాస తీసుకుంటున్నారు. దినపత్రికలు చదువుతూ గడిపారు. బిపి, పల్స్ సాధారణ స్థితికి చేరుకున్నాయి. కిడ్నీ పనితీరు మెరుగుపడిందనీ, గుండె స్పందన సాధారణస్థితికి వచ్చిందని ఎఐజి వైద్యులు తెలిపారు. గుండె, కిడ్నీ, ఊపిరితిత్తుల సంబంధిత సమస్యతో బాధపడుతున్న తమ్మినేనిని ఈ నెల 16న హైదరాబాద్‌లోని ఎఐజి ఆస్పత్రిలో చేర్పించిన విషయం తెలిసిందే. వైద్యుల బృందం నిరంతరం పర్యవేక్షిస్తోంది. శనివారం ఆయనను మాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. తమ్మినేని సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని వారు ఆకాక్షించారు. ప్రజాక్షేత్రంలోకి తిరిగి రావాలని అన్నారు.ఎ

PUBLICATION NOTICE
IN THE COURT MOTOR ACCDENT CLAIMS TRIBUNAL, AMRAVATI-444602 (MAHARASHTRA)
M.A.C.P.No. 72/2021 F.F. 29-01-2024
Ashok Vasudevrao Pandharipande ...Petitioner
// Versus //
Pasha Sahebkhan Pathan & others. ...Respondent
Banam:-
[2] PSC Bose Automobiles (Through Manager / Prop.) R/o D No-54-7-75B/8, 3rd Road Jawahar Auto Nagar, Vijaywada, Andra Pradesh - 520007.
PETITION UNDER SECTION 166 OF MOTOR VEHICLE ACT, 1988 FOR GRANT OF COMPENSATION
That the above Named Petitioner **Ashok Vasudevrao Pandharipande,** Age 66 yrs, Occ: Business, R/o Ward No. 15, Karanja (Ghadge), Dist. Wardha, has filed an application before the Hon'ble Member, Motor Accident Claims Tribunal, District & Sessions Court-6, Amravati for the purpose of getting amount of compensation of Rs. 1,00,000/-.
Therefore, the notice issued by way of Paper Publication on Respondent No. [1] PSC Bose Automobile (Through Manager/Prop.), R/o D No-54-7-75B/8, 3rd Road Jawahar Auto Nagar, Vijaywada, Andra Pradesh-520007. that you may be appear/present personally or through your counsel before the Hon'ble Member, Motor Accident Claims Tribunal, District & Sessions Court-06, Amravati on **29-01-2024** at 11.00 a.m. and if you will be unable to present/appear before the Hon'ble Court on fixed date, then the claim petition will be heard and determined in your absence.
Given under my hand and seal of the Court this on 30-11-2023.
BY ORDER
Assistant Superintendent (Judl. Branch)
District & Sessions Court Amravati
Amravati, Date : 30-11-2023

డివైఎఫ్ఐ ఆధ్వర్యాన నిర్వహించిన మానవహారంలో ఎంవి.గోవిందన్ తదితరులు

కేరళపై ఇంత నిర్లక్ష్యమా?

- కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టిన ప్రజానీకం
- లక్షలాది మందితో 651 కిలోమీటర్ల మానవహారం

తిరువనంతపురం/న్యూఢిల్లీ బ్యూరో : కేరళ విషయంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న శతృత్వ వైఖరిని నిరసిస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యాన లక్షలాది మంది ప్రజలు శనివారం మానవహారం నిర్వహించారు. రాష్ట్రంలో ఉత్తర ప్రాంతం చివరలో ఉన్న కాసర్‌గోడ్ రైల్వే స్టేషన్ నుంచి దక్షిణాన చివరన ఉన్న తిరువనంతపురంలోని రాజ్‌భవన్ వరకూ 651 కిలోమీటర్ల పొడవున నిర్వహించిన మానవహారంలో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ముక్తకంఠంతో నిరసించారు. మానవహారం ఏర్పడడానికి ముందు జరిగిన భారీ బహిరంగ సభను సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి ఎంవి గోవిందన్ ప్రారంభించారు. ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కాసర్‌గోడ్ రైల్వే స్టేషన్ ఎదురుగా జరిగిన సభను డివైఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు ఎఎ రహీం ప్రారంభించారు.

డివైఎఫ్ఐ తొలి జాతీయ అధ్యక్షుడుగా పనిచేసిన సిపిఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యుడు ఇపి జయరామన్ రాజ్‌భవన్ సమీపంలో మానవహారం చివరన నిలబడ్డారు. మానవహారం కార్యక్రమానికి వివిధ జిల్లా కేంద్రాల్లో డివైఎఫ్ఐ జాతీయ, రాష్ట్ర నాయకులు నేతృత్వం వహించారు. మానవహారంలో పాల్గొన్న లక్షలాది మంది ప్రజలు సరిగ్గా సాయంత్రం ఐదు గంటలకు ఒకేసారి ప్రతిజ్ఞ చేశారు. రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు. 'కేంద్రం నిర్లక్ష్యాన్ని మనం సహించాల్సిన అవసరం ఉన్నదా?' అనే నినాదంతో మానవహారాన్ని ఏర్పాటు చేశారు. రైల్వే ప్రయాణికుల ఇబ్బందులు, నియామకాలపై కేంద్రం విధించిన నిషేధం, కేరళపై కేంద్రం విధించిన ఆర్థిక ఆంక్షలు వంటి అంశాలు ఈ మానవహారంలో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చాయి. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, సాంస్కృతిక నేతలు, విద్యార్థి సంఘాల కార్యకర్తలతో పాటు పది లక్షలకు పైగా యువత ఈ మానవహారంలో భాగస్వామి అయింది.

కేంద్రం వివక్షపై ఫిబ్రవరి 8న ఢిల్లీలో కేరళ సిఎం, ప్రజా ప్రతినిధుల ధర్నా

కేరళ రాష్ట్రాన్ని, రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి ప్రాజెక్టుల విషయంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని, బిజెపియేతర రాష్ట్రాల పట్ల వివక్షను నిరసిస్తూ కేరళలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డిఎఫ్) ఆధ్వర్యాన ఫిబ్రవరి 8న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పినరయి విజయన్‌తో సహా రాష్ట్ర మంత్రులు, ఎల్‌డిఎఫ్ ఎమ్మెల్యేలు, ఎంపిలు పాల్గొంటారు. కేంద్రం రాజ్యాంగ విరుద్ధంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో జోక్యం చేసుకుంటోందని, రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటుందని ఎల్‌డిఎఫ్ విమర్శించింది. ఎల్‌డిఎఫ్ కన్వీనర్ ఇపి జయరాజన్ కాంగ్రెస్, ఇతర యుడిఎఫ్ భాగస్వామ్య పార్టీలను ధర్నాలో పాల్గొనవలసిందిగా అభ్యర్థించగా, కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యుడిఎఫ్) తిరస్కరించింది. ధర్నాలో పాల్గొనకూడదని యుడిఎఫ్ నాయకత్వం ఏకగ్రీవంగా నిర్ణయించిందని ప్రతిపక్ష నేత విడి సతీశన్ తెలిపారు. ప్రతిపక్ష నేత సతీశన్, ప్రతిపక్ష ఉపనేత, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్) నాయకుడు పికె కున్హాలికుట్టితో కేంద్రం దుర్మార్గ వైఖరిపై సిఎం పినరయి విజయన్ చర్చలు జరిపారు. అయినప్పటికీ కాంగ్రెస్, యుడిఎఫ్ ముందుకు రాలేదు. యుడిఎఫ్ నిర్ణయంపై కేరళ రాజకీయ వర్గాల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

జార్ఖండ్ సిఎంను విచారిస్తున్న ఇడి

రాంచి : మనీ లాండరింగ్ కేసులో జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను ఆయన అధికార నివాసంలో శనివారం ఇడి అధికారులు విచారించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతమంతా గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. పాలక జార్ఖండ్ ముక్తి మోర్చా ఎగ్జిక్యూటివ్ అధ్యక్షుడు కూడా అయిన సోరెన్ గతంలో ఇడి జారీ చేసిన ఏడు సమన్లను నిర్లక్ష్యం చేశారు. చివరగా ఎనిమిదోసారి జారీ చేసిన ఆదేశాలకు ఆయన సమ్మతి తెలిపారు. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో సోరెన్ నివాసానికి చేరుకున్న ఇడి అధికారులు ఆరు గంటలపైనే విచారించారు. అధికార నివాసం చుట్టూ జరిగే కార్యకలాపాలను కనిపెట్టేందుకు భద్రతా సిబ్బంది హై రిజల్యూషన్ బాడీ కెమెరాలను ఉపయోగిస్తున్నారు. ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో రేషన్ పంపిణీ కుంభకోణంలో విచారణ జరుపుతున్న సందర్భంగా ఇడి అధికారులపై దాడులు జరిగిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నారు. సోరెన్ ఇంటి చుట్టూ 144వ సెక్షన్ విధించారు. జెఎంఎం ఎంఎల్‌ఎలు అత్యవసరంగా సమావేశమయ్యారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు ఇక్కడ భేటీ అయినట్లు జెఎంఎం ప్రధాన కార్యదర్శి, ప్రతినిధి సుప్రియో భట్టాచార్య తెలిపారు.

నార్వేలో హక్కుల కార్యకర్తలపై కేసులు

ఓస్లో: రెయిన్ డీర్లను పెంచుకోవడానికి సామి ఆదివాసీలకు గల హక్కును లాగేసుకున్న ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధించిన 20 మంది హక్కుల కార్యకర్తలపై నార్వే పోలీసులు అక్రమ కేసులు బనాయించారు. ప్రభుత్వం విధించిన జరిమానాను చెల్లించేందుకు వీరు నిరాకరించారు. దీనిపై మార్చిలో ఓస్లోలో విచారణ జరగనుంది.

డ్రోన్ జలాంతర్గామిని పరీక్షించిన ఉత్తర కొరియా

ప్యాంగ్యాంగ్ : దక్షిణ కొరియా, అమెరికా, జపాన్ ఇటీవల నిర్వహించిన సంయుక్త నావికా విన్యాసానికి ప్రతిగా నీటి అడుగున ఉన్న లక్ష్యాలపైనా దాడి చేయగల అణు జలాంతర్ డ్రోన్‌ను ఉత్తర కొరియా పరీక్షించినట్లు అధికారులు శనివారం తెలిపారు. ఉత్తర కొరియా నేత కిమ్ జోంగ్ ఉన్ దక్షిణ కొరియాతో శాంతియుత పునరేకీకరణ అనే తన దీర్ఘకాలిక లక్ష్యాన్ని విరమించుకుంటున్నట్లు తెలిపారు.

ద్రవ్యోల్బణ కట్టడే లక్ష్యం : ఆర్‌బిఐ గవర్నర్

న్యూఢిల్లీ : ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడమే రిజర్వ్ బ్యాంక్ తొలి ప్రాధాన్యతని గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. ఆ తర్వాతే వడ్డీ రేట్ల తగ్గింపు యోచన ఉంటుందన్నారు. వడ్డీ రేట్లను ఇప్పట్లో తగ్గించే ఆలోచనేమీ లేదన్నారు. ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి తగ్గించడంపైనే దృష్టి కేంద్రీకరించామన్నారు. వడ్డీ రేట్ల తగ్గింపుపై చర్చ కూడా జరగడం లేదన్నారు.

అసోంలో రాహుల్ యాత్ర బ్యానర్లు ధ్వంసం

దిస్‌పూర్ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ న్యాయ్ యాత్రకు సంబంధించిన బ్యానర్లను అస్సాంలో కొందరు దుండగులు ధ్వంసం చేశారు. రాష్ట్రంలో మూడు రోజుల పాటు కొనసాగిన రాహుల్ యాత్ర శనివారం అరుణాచల్ ప్రదేశ్‌లో ప్రవేశించింది. అస్సాంలోని ఉత్తర లఖింపూర్‌లో యాత్ర కోసం ఏర్పాటు చేసిన బ్యానర్లు, పోస్టర్లు, హోర్డింగులను శుక్రవారం రాత్రి దుండగులు ధ్వంసం చేశారని అస్సాం పిసిసి మీడియా కమిటీ చీఫ్ భరత్ నారహ్ తెలిపారు. 'పడవల్లో బ్యాటరీలను తొలగించారు. బంకుల్లో పెట్రోల్ నిల్వలు లేకుండా చేశారు.

22న భద్రత కల్పించండి

అయోధ్య : ఈ నెల 22న రామ మందిరం ప్రారంభం నేపథ్యంలో తమకు భద్రత కల్పించాలని అయోధ్యలోని ముస్లిములు పోలీసుల్ని ఆశ్రయించారు. 'ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగవని అధికారులు మాకు హామీ ఇచ్చారు. అయితే లక్షలాది మంది యాత్రికుల్లో కచ్చితంగా భిన్నమైన ఉద్దేశాలు కలిగి ఉంటారు' అని ముస్లింలు తెలిపారు. అయోధ్యలో 1990, 1992 సంవత్సరాల్లో మతపరమైన సంఘటనలు జరిగిన విషయాన్ని వారు గుర్తు చేశారు. అయోధ్యలో నివసిస్తున్న ముస్లిములు తమ ప్రాణాలు, ఆస్తులు, ప్రార్ధనా స్థలాల గురించి భయపడుతున్నారు. గత అనుభవాల దృష్ట్యా తీన్ వాలీ మసీదు, గోల్ చౌరహా సయ్యద్‌బారా, బేగంపురా, దురాహి కువాన్, మొఘల్‌పుర వంటి ప్రాంతాల్లో కట్టుదిట్టమైన నిఘా, భద్రత కోసం అభ్యర్థిస్తున్నాం' అని తెలిపారు. ఈ మేరకు అయోధ్య డివిజన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు వినతి పత్రం సమర్పించారు. ఇప్పటికే కొందరు ముస్లిములు తమ పిల్లలను, కుటుంబాల్లోని మహిళలను ఇతర పట్టణాల్లోని బంధువులు, స్నేహితుల ఇళ్లకు పంపినట్లు తెలిపారు. రామాలయం చుట్టూ నాలుగు కిలోమీటర్ల పరిధిలో సుమారు 5 వేల మంది ముస్లింలు ఉంటారని అంచనా. అయోధ్య జిల్లా జనాభాలో 14.8 శాతం మంది ముస్లింలు ఉన్నారు.

అలాంటి వార్తలు ప్రసారం చేయొద్దు : మీడియాకు మార్గదర్శకాలు

ఈ నెల 22న అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం నేపథ్యంలో మీడియాకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ శనివారం మార్గదర్శకాలు జారీ చేసింది. నకిలీ, అతిశయోక్తి వార్తలను, మత సామరస్యానికి లేదా శాంతి భద్రతలకు భంగం కలిగించే వార్తలను ప్రచురించడం, ప్రసారం చేయడం మానుకోవాలని మీడియాకు కేంద్ర మంత్రిత్వ శాఖ విజ్ఞప్తి చేసింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు కూడా పైన పేర్కొన్న వార్తలను, సందేశాలను హోస్ట్ చేయకుండా, ప్రదర్శించకుండా లేదా ప్రచురించకుండా ప్రయత్నించాలని మంత్రిత్వ శాఖ విజ్ఞప్తి చేసింది.

ప్రాణ ప్రతిష్ట రోజు సెలవెందుకు? : కోర్టును ఆశ్రయించిన మహారాష్ట్ర విద్యార్థులు

అయోధ్యలో రామ మందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ నెల 22న సెలవు ప్రకటిస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను నలుగురు విద్యార్థులు బాంబే హైకోర్టులో సవాలు చేశారు. ఈ విద్యార్థులు మహారాష్ట్ర జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం, ప్రభుత్వ న్యాయ కళాశాల, ముంబయి-నిర్మా న్యాయ విశ్వవిద్యాలయంలో న్యాయ శాస్త్రాన్ని అభ్యసిస్తున్నారు.

సుబ్బరావమ్మ, గజలక్ష్మి అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

సమాచారంతో పలు కార్మిక సంఘాల నాయకులూ అక్కడకు చేరుకున్నారు

రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో దీక్షా శిబిరంలోకి ప్రవేశించిన పోలీసులు సుబ్బరావమ్మ, గజలక్ష్మీను ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేయగా..వారు తీవ్రస్థాయిలో ప్రతిఘటించారు. దీక్షా శిబిరంలో ఉన్న అంగన్‌వాడీలు కూడా పోలీసులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో శిబిరంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది. ఈ గందరగోళం మధ్యనే వారిని అరెస్ట్ చేసిన పోలీసులు, అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. దీక్షలో ఉన్న మిగిలిన 12 మంది పరిస్థితి కూడా ఇబ్బందికరంగా ఉందని వైద్యులు తెలిపారు.

దీక్షకు దిగిన మరో ఇద్దరు

సుబ్బరావమ్మ, గజలక్ష్మిని అరెస్టు చేసి ఆస్పత్రికి తరలించిన నేపథ్యంలో వారి స్థానంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు చంద్రావతి (బిఆర్ అంబేద్కర్ అమలాపురం జిల్లా), , స్వర్ణలత (ఎన్‌టిఆర్ జిల్లా) నిరవధిక నిరాహారదీక్షకు దిగారు.

సిపిఎం, సిఐటియు నేతల పరామర్శ

ఆస్పత్రిలో ఉన్న అంగన్‌వాడీ నాయకులు సుబ్బరావమ్మ, గజలక్ష్మిని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు వరలక్ష్మి పరామర్శించారు. అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. దీక్షలో ఉన్న మహిళల ఆరోగ్యం కూడా క్షీణిస్తోందని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీలతో చర్చలు జరిపి వారికి న్యాయం చేయాలని కోరారు.

ఈ విషయంలో ప్రభుత్వం తీరు దుర్మార్గంగా ఉందని, ఎవరైనా నిరసనలకు దిగితే చర్చించి వారి సమస్యలు పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యతగా ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వం తీరు అందుకు విరుద్ధంగా ఉందని, పైగా ఎదురుదాడికి దిగుతోందని అన్నారు. నిరవధిక నిరాహారదీక్ష చేపడితే న్యాయం చేయాల్సిన ప్రభుత్వం నిస్సిగ్గుగా అరెస్టులు చేయిస్తోంది తప్ప పరిష్కారం దిశగా అడుగులు వేయడం లేదని, ఇదే పద్ధతిలో వ్యవహరిస్తే మహిళలే ప్రభుత్వాన్ని ఇంటికి పంపిస్తారని హెచ్చరించారు.

ప్రభుత్వానిది చేతకానితనం : ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

అంగన్‌వాడీ మహిళల సమస్యలు పరిష్కరించడం చేతగాని ప్రభుత్వం నిరాహారదీక్షలో ఉన్న నాయకులు సుబ్బరావమ్మ తదితరులను అరెస్టు చేయడం మూర్ఖత్వమని, చేతగానితనానికి నిదర్శనమని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి విమర్శించారు. ఇచ్చిన హామీని సిఎం నిలబెట్టుకోవాలని కోరారు. వారేమీ గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని, ఇచ్చిన హామీని నెరవేర్చమని మాత్రమే కోరుతున్నా ప్రభుత్వం కనికరం లేకుండా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. సామాజిక న్యాయం అంటూ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన జగన్ దళిత, పేద, ఒంటరి మహిళలకు న్యాయం చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఆందోళనలకు ఐద్వా సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రకటించారు.

సుబ్బరావమ్మను పరామర్శిస్తున్న వి.శ్రీనివాసరావు తదితరులు

UNIMONI FINANCIAL SERVICES LIMITED
RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175
బహిరంగ ప్రకటన
యూనిమని ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌చే తనఖా పెట్టినబంగారు ఆభరణాలవేలం **24.01.2024, 10.00 AM** వద్ద No. 3-6-2-/1, Ground Floor Grandpas Royal Mansion, Liberty Jn., Himayatnagar, Hyderabad - 500029. ఎద్ద జరుగుతుందనిఇందుమూలంగా ప్రజలకు తెలియచేయబడుతోంది. వేలం వేయబడేబంగారు ఆభరణాలు తమ బకాయిలుచెల్లించడంలో విఫలమైన వివిధ కస్టమర్ల ఋణ ఖాతాలకు చెందినవి. మా వేలంపాట నోటీసులు ఈ ఋణగ్రహీతలకు కూడా జారీచేయబడ్డాయి. వివిధ కస్టమర్ల వేలం వేయబడేబంగారు ఆభరణాలకు చెందిన గడువు తీరిన ఋణ ఖాతా బ్రాంచ్ పేరుతోక్రింద ఇవ్వబడింది.
Loan Nos: GUNTUR (GNR)- 2042233, 2038213, 2041306
For more details, please contact : **Mr. PRAVEEN NAIK - 9346463522**
(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

PUBLIC NOTICE
I, **Thirupathayya Sandhipudi,** S/o. Lakshmaiah, aged 37 years, Solemnly on oath and affirmation declare as under:
List of Missing Documents i.e
(i) Original Sale Deed No.12311/2022, S.R.O Uppal & (ii) Link Document of Original Sale Deed 7081/2009, S.R.O Uppal.
(ii) Original Sale Deed No.18132/2022, S.R.O Yadagirigutta "Link Document of Original Sale Deed 8731/2015, S.R.O Yadagirigutta.
(iii) Original Sale Deed No.5915/2022, S.R.O Bhogapuram, Link Document of Original Sale Deed 3445/2008, S.R.O Bhogapuram.
The above said original and link document has been lost by me while travelling from Karempudipadu to Vatticherukuru by Bike. While get down from Bike I noticed my Document cover was missing which having the above original documents on **17-01-2024** and in spite of my best efforts in tracing of above documents but all my efforts went in vain. I verify and declare that the above stated facts are true and correct. if anyone found the above documents please contact to this number **Ph. 8883945999.**
Deponent
S.Thirupathayya

Can Fin Homes Ltd
(Sponsor: CANARA BANK)
HOME LOANS • DEPOSITS
Translating Dreams into Reality
బ్రాంచ్ ఆఫీసు: డోర్ నెం.40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజ్ బస్టాప్ దద్గర, మొఘల్రాజపురం, విజయవాడ-520010,
Tel : 0866-2474781,2481731,7625079119.
CIN:L85110KA1987LC008699
E-Mail:vijaywada@canfinhomes.com
స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)
క్రింది సంతకందారు **క్యాన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సదరు చట్టం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొంటూ, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తం **రూ.23,34,521/-** (రూపాయలు ఇరవైమూడు లక్షల ముప్పైనాలుగు వేల ఐదువందల ఇరవైఒకటి మాత్రమే), తుదిచెల్లింపు తేది వరకు, కాంట్రాక్చువల్ రేట్లతో తదుపరి వడ్డీతోతిరిగి చెల్లించమని రుణగ్రహీత: **శ్రీ. దినాకర్ మల్లాప్రగడ (దరఖాస్తుదారు) మరియు శ్రీమతి మల్లాప్రగడ శివ దుర్గ భవాని (సహ-దరఖాస్తుదారు)** వారిని కోరుతూ తేది:**17.11.2023**నాటి డిమాండ్ నోటీసు జారీచేసియున్నారు.
రుణగ్రహీ మొత్తంను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొంటూ దిగువ వివరించిన ఆస్తిని **19 జనవరి, 2024**న స్వాధీనం చేసుకొన్నారు.
సెక్యూర్డు అసెట్ విమోచనానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సాప-సెక్షన్ (8) నియామల క్రింద రుణగ్రహీత శ్రద్ధను కోరుతున్నారు.
ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానికాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు **సిఎఫ్‌హెచ్‌ఎల్** వారికి మొత్తాలు **రూ.23,34,521/-** (రూపాయలు ఇరవైమూడు లక్షల ముప్పైనాలుగు వేల ఐదువందల ఇరవైఒకటి మాత్రమే) మరియు తదుపరి వడ్డీని చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.
తనఖాపెట్టిన ఆస్తికి సంబంధించిన షెడ్యూల్:
గొల్లపూడి గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం, విజయవాడ క్రిష్ణ జిల్లా వద్దగల ఆర్.ఎస్.నెం.561 లోగల 30చ.అ.ల టు వీలర్ పార్కింగ్ ఏరియా మరియు 150చ.అ.ల ఉమ్మడి ఏరియా, 500చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఓం సాయి రెసిడెన్సీ యొక్క 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం:ఎస్-1 గల ఫ్లాట్‌తోపాటుగా 159చ.అ.ల పూర్తి విస్తీర్ణంలో మరియు 15చ.అ.ల విడదీయలేని భాగపు విస్తీర్ణం, సరిహద్దులు: **ఫ్లాట్ సరిహద్దులు:** తూర్పు: ఉమ్మడి కారిడర్ మరియు మెట్లు, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై. **సైట్ సరిహద్దులు:** తూర్పు: ఫ్లాట్ నెం.29, పడమర: 33అ.వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.20, ఉత్తరం: ఇతరుల ఆస్తి.
తేది: **20-01-2024**
ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, క్యాన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

UNIMONI FINANCIAL SERVICES LIMITED
RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175
బహిరంగ ప్రకటన
యూనిమని ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌చే తనఖా పెట్టినబంగారు ఆభరణాలవేలం **24.01.2024, 10.00 AM** వద్ద No. 3-6-2-/1, Ground Floor Grandpas Royal Mansion, Liberty Jn., Himayatnagar, Hyderabad - 500029. ఎద్ద జరుగుతుందనిఇందుమూలంగా ప్రజలకు తెలియచేయబడుతోంది. వేలం వేయబడేబంగారు ఆభరణాలు తమ బకాయిలుచెల్లించడంలో విఫలమైన వివిధ కస్టమర్ల ఋణ ఖాతాలకు చెందినవి. మా వేలంపాట నోటీసులు ఈ ఋణగ్రహీతలకు కూడా జారీచేయబడ్డాయి. వివిధ కస్టమర్ల వేలం వేయబడేబంగారు ఆభరణాలకు చెందిన గడువు తీరిన ఋణ ఖాతా బ్రాంచ్ పేరుతోక్రింద ఇవ్వబడింది.
Loan Nos: KHAMMAM (KHM) - 2022761, 2023034, 2036988, 2020970, 2038788, 2036931, 2000903, 2023250, 2042621, 2021745, 2037682, 2039485, 2006062, 2048074, 2050143, 2043319, 2061718.
For more details, please contact : **Mr. PRAVEEN NAIK - 9346463522**
(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా
Celebrating 100 Years of Trust
అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచి, ప్లాట్ నెం.50, శ్రీనగర్ కాలనీ, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073.
ఫోన్ : 040-23755686/23745686
ఇ-మెయిల్ : hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com
CIN : L85110KA1924PLC001128
స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన
స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8(6) అంశాలతో చదువుకోనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన, రుణదాతకు మార్టిగేజీ చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారిచే ది.05.07.2019 & 06.07.2019, తేదీన నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడిందని, సదరు ఆస్తులను రుణదాతచే "ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "యదాతథం" ప్రాతిపదికపై తేది.05.02.2024 అమ్మకానికి తెలిపిన తేదీన విక్రయించబడునని ఋణగ్రహీతలు / హామీదారులు / సహపూచీదారులు: (1) మెస్సర్స్ శ్రీ లక్ష్మీగణపతి ట్రేడర్స్ తరపున యజమాని: శ్రీమతి సునీత పచ్చుల, నెం. 8-200, C/o. సింధుప్రియ కాటన్ జిన్నింగ్ మిల్, అనంతవరప్పాడు రోడ్డు, ఏటుకూరు, గుంటూరు-522017. (2) శ్రీమతి సునీత పచ్చుల, భర్త: శ్రీ శ్రీనివాస్ పి, నెం.5-92-17, దేవాపురం, 4వ లైను, గుంటూరు-522001. (3) శ్రీ పచ్చుల శ్రీనివాసరావు, తండ్రి: శ్రీ శివశంకరరావు, నెం.5-72-5, పండరీపురం, 1వ లైను, కట్ రోడ్డు, పట్టాభిపురం, గుంటూరు-522006 నుంచి రుణదాత కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచి : [ఫోన్: 0863-2222444 (G), 9985202444 (BM), 9676444469 (ABM] కు PS Overdraft A/c 2557000600472801 క్రింద రూ.4,24,65,331.94 (అక్షరాల నాలుగు కోట్ల ఇరవై నాలుగు లక్షల అరవై ఐదు వేల మూడు వందల ముప్పై ఒకటి రూపాయలు మరియు తొంభై నాలుగు పైసలు మాత్రమే) + 01.01.2024 తేదీ నుండి వడ్డీ మరియు ఖర్చులు మొ॥ వాటితో సహా మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవనీ సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రస్తుడు(లు) మరియు గ్యారంటీదారుడు(లు)లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
స్థిరాస్తుల వివరములు
1) గుంటూరు, పేరేచర్ల గ్రామము మరియు పంచాయతీ, డోర్ నెం.9-630, 493/సి, 495/డి నందు శ్రీమతి సునీత పచ్చులకు చెందిన 465 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం.64 తూర్పువైపునగల కమర్షియల్ కమ్ రెసిడెన్షియల్ భవనము స్థిరాస్తికి సంబంధించిన యావత్తు. దీనికి హద్దులు: తూర్పు: 25' వెడల్పుగల రోడ్డు; పడమర: పి.రామారావుకు చెందిన ప్లాట్ నెం.64 పార్ట్; ఉత్తరం: రైల్వే మార్జిన్ రోడ్డు; దక్షిణం: గుంటూరు టు సత్తెనపల్లి ట్రంక్ రోడ్డు.
రిజర్వుధర : రూ.60,00,000/- (అక్షరాల అరవై లక్షల రూపాయలు) (టిడియస్ కలుపుకొని)
చెల్లించవలసిన బయానా : రూ.6,00,000/- (అక్షరాల ఆరు లక్షల రూపాయలు)
(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు / సహపూచీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించు కోగలరు.) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది) అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కర్ణాటక బ్యాంక్ యొక్క వెబ్‌సైట్ అనగా www.karnatakabank.com లో ""mortgaged assets for sale / Mega-E Auction" హెడ్ క్రింద సందర్శించండి.
ఇ-వేలము 05.02.2024 తేదీన ఉ॥ 11.00 గం॥ నుండి ఉ॥ గం॥ 11.20 ని॥ల వరకు www.auctionbazaar.com పోర్టల్‌ద్వారా 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఉద్దేశించిన బిడ్డర్ తమ పేరును M/s.ARCA Emart Pvt. Ltd. యొక్క వెబ్‌సైట్ www.auctionbazaar.com నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను (తాత్కాలికంగా 02.02.2024న) ఆన్‌లైన్ ద్వారా M/s.ARCA Emart Pvt. Ltd., 7-1-28/1/A/1, పార్క్ ఎవెన్యూ 1, అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500016, సంప్రదించవలసిన నెం: 9603716999 (శ్రావణ్ జి), 9581498999 (హర్షిణి.ఎ), 8370969696 (బి.శివరామకృష్ణ), Email-ID:- contact@auctionbazaar.com, support@auctionbazaar.com నుండి పొందవచ్చును.
తేది: 20.01.2024, ప్రదేశం: హైదరాబాద్ సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

ఫారం-జి
ఫ్యాషన్ ఇన్‌ఫ్లూయెన్స్ క్లాథింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కోసం ఆసక్తిని వ్యక్తీకరణకు ఆహ్వానం
తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్‌లోని షాపుల చైన్‌లో ఫ్యాషన్ దుస్తులను రిటైల్ ట్రేడ్‌లో ఆపరేటింగ్
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 36ఎ (1) క్రింద)

సంబంధిత వివరాలు

1.	కార్పొరేట్ డెటార్ పేరు PAN/ CIN/ LLP నెం.తోసహా	ఫ్యాషన్ ఇన్‌ఫ్లూయెన్స్ క్లాథింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ PAN: AABCF7989F CIN: U52322TN2011PTC082161
2.	రిజిష్టర్డు ఆఫీసు చిరునామా	నెం.1018, న్యూ నెం.84, ఆర్‌ఆర్ శ్రీవరు కాంప్లెక్స్, 2వ అంతస్తు, 6వ అవెన్యూ, అన్నానగర్, చెన్నై, తమిళనాడు, ఇండియా-600040
3.	వెబ్‌సైట్ యొక్క యూఆర్ఎల్	అందుబాటులో లేదు
4.	స్థిర ఆస్తులు మెజారిటీ ఉన్నస్థలం వివరాలు	ఆంధ్రప్రదేశ్ (గుడూరు, నెల్లూరు మరియు నాయిడుపేట్)
5.	ప్రధాన ఉత్పత్తులు/సర్వీసుల ఇన్‌స్టాల్ చేసిన సామర్థ్యం	అందుబాటులో లేదు-పై పాయింట్ నెం.4లో పేర్కొన్నట్లు రిటైల్ ఔట్‌లెట్
6.	గత చివరి సంవత్సరంలో విక్రయించిన ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల పరిమాణం & విలువ	పరిమాణం: అందుబాటులో లేదు మొత్తం రిసిప్ట్: రూ.13,51,31,296/- (ఆ.సం.2020-21 కొరకు చివరి దాఖలుచేసిన ఆడిటెడ్ ఫైనాన్సియల్స్ ప్రకారం)
7.	ఉద్యోగులు/ కార్మికుల సంఖ్య	08 ఉద్యోగులు/ ఏలాంటి తయారీ యూనిట్‌లేదు అందువలన కార్మికులు లేరు
8.	రెండు సంవత్సరాల చివరిగా అందుబాటులోఉన్న ఆర్థిక నివేదికలు(షెడ్యూళ్లతో) సహా మరిన్ని వివరాలు, రుణదాతల జాబితా, ప్రక్రియ యొక్క తదుపరి ఈవెంట్లకు సంబంధిత తేది ఇక్కడ లభించును.	అన్ని పత్రాలను దిగువఇమెయిల్‌కు పంపించుట ద్వారా పొందవచ్చు Process E-mail id: cirp.ficindia@gmail.com
9.	కోడ్‌లోని సెక్షన్ 25(2)(హెచ్)క్రింద రిజల్యూషన్ దరఖాస్తులకు అర్హత ఇక్కడ లభించును	అన్ని పత్రాలను దిగువఇమెయిల్‌కు పంపించుట ద్వారా పొందవచ్చు E-mail id: cirp.ficindia@gmail.com
10.	ఆసక్తి వ్యక్తీకరణకు స్వీకరణకు చివరి తేది	05/02/2024
11.	నిర్ణీత రిజల్యూషన్ దరఖాస్తుదారుల ప్రొవిజినల్ జాబితా జారీ తేది	15/02/2024
12.	ప్రొవిజినల్ లిస్ట్ అభ్యంతరాలను సమర్పించు చివరి తేది	20/02/2024
13.	నిర్ణీత రిజల్యూషన్ దరఖాస్తుదారుల తుది జాబితా జారీ తేది	01/03/2024
14.	నిర్ణీత రిజల్యూషన్ దరఖాస్తుదారులకు రిజల్యూషన్ ప్లాన్స్ కోసం ఇన్ఫర్మేషన్ మెమోరండం, ఎవల్యూషన్ మ్యాట్రిక్స్, రియు అభ్యర్థన జారీ తేది	06/03/2024
15.	రిజల్యూషన్ ప్లాన్స్ సమర్పించుకు చివరి తేది	05/04/2024
16.	ఇఓఐ సమర్పించుటకు ప్రాసెస్ ఇమెయిల్ ఐడి	cirp.ficindia@gmail.com

1) అందినఅన్ని EOIలు IRP /RPఅలాగే COC ద్వారా సమీక్షించబడతాయి & ఆ తర్వాత ప్రక్రియకు సంబంధించిన తదుపరి సమాచారం/పత్రాలు షార్ట్‌లిస్ట్ చేయబడిన పార్టీలకు అందించబడతాయి. EOI కోసం ఏ సమయంలోనైనా ప్రమాణాలను మార్చడానికి RP/COCకి విచక్షణ ఉంటుంది.
2) ఎటువంటి కారణాలు లేకుండా మరియు ఎటువంటి బాధ్యత లేకుండా ప్రక్రియ /అప్లికేషన్ / టైమ్‌లైన్‌ను రద్దు చేసే లేదా సవరించే హక్కు RP/COCకి ఉంది.
3) మరిన్ని వివరాలను EOIలో అనుబంధిత నిరాకరణలు & అర్హతలతో కలిపి చదవాల్సిన వివరణాత్మక ఆసక్తి వ్యక్తీకరణ యొక్క ఆహ్వానం(EOI)లో పేర్కొనబడినది.
సం/- **ముత్తరసపురం గణేశన్ చంద్రశేఖరన్**
రిజల్యూషన్ ప్రొఫెషనల్
Reg. No.: IBBI/IPA-003/00337/2021-2022/13620 (ఐఎఫ్ఏ చెల్లుబాటు తేది 30.05.2024)
రిజిష్టర్డు చిరునామా: ఫ్లాట్ నెం.104, టియానా, హీరానందని హౌస్, 5/63 ఓఎంఆర్, ఎగత్తూర్, నవలూర్ (పోస్ట్), చెంగల్పట్టు (జిల్లా), మెరీనా మాల్ దగ్గర, చెన్నై, తమిళనాడు, 600130
ఫ్యాషన్ ఇన్‌ఫ్లూయెన్స్ క్లోథింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తరపున
తేదీ: 21.01.2024, ప్రదేశం: చెన్నై

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు
ICICI Bank
శాఖా కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హోసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.
ఏదైతే
దిగువ సంతకందారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందినందువల్ల, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్థి దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం	రుణగ్రహీత పేరు/లోను ఖాతా సంఖ్య	ఆస్థి వివరణ/లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	గణేష్ ఆక్వా, శ్రీనివాస్ కోరాడ మరియు పూర్ణ కోరాడ/ఫ్లాట్ నం.జి 11, ఎస్‌ఎల్‌వి సూర్య తిరుపతి రాజు ఆర్కెడ్ ఇండియన్ బ్యాంక్ ఎదురు చిన్నమిరన్ పాలకొల్లు భీమవరం-534204/ 070405002384	ఆర్‌ఎస్.నం.105/2, 105/2బి, డో.నం.6-204 ఫ్లాట్ నం.జి 11 గ్రౌండ్ ఫ్లోర్ ఎస్‌ఎల్‌వి సూర్య తిరుపతి రాజు ఆర్కెడ్ చిన్నమీరం భీమవరం-534208 తో కలిపి అన్నీ భనములు మరియు నిర్మాణాలు అందులో ఫిక్చర్స్, ఫిట్టింగ్స్ మరియు అన్నీ ప్లాంట్ మరియు యంత్రాలు భూమికి జోడించబడి ఉంటాయి లేదా భూమికి జోడించబడిన దేనికైనా వర్తమానం మరియు భవిషత్తు రెండూ శాశ్వతంగా కట్టుబడి ఉంటాయి. లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 18 జనవరి, 2024	01-09-2022 Rs. 79,99,935.20/-	భీమవరం

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.
తేది : **20 జనవరి, 2024**
ప్రదేశం : విజయవాడ
అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

మీ కోసం

కాచిన నూనెలో నుండి మలినాలు పోవాలంటే, టీ వడపోసే గరిటెలో దూది పెట్టి వడపోసుకోవాలి.

జీవన సౌరభం

విజేత వెనుక ఉండేది అదృష్టమో, మంత్ర దండమో కాదు. చక్కని ప్రణాళిక, కఠిన శ్రమ, అంకిత భావం.

రుచుల రాజు

గుంటూరు గోంగూర
మేడారం మిరపకాయ
ఉప్పాడ ఉప్పు కలిపి
పచ్చడిగా దంచి కొట్టు

సాలూరు సన్నాలు
అన్నంగా వండి పెట్టు
అత్తిలి ఆవకాయ
గిన్నె నందు సర్ది పెట్టు

పళ్ళెమందు అన్నముంచి
అందు కలుపు ఈ పచ్చడి
ఆ ముద్దను నోట పెట్టి
ఆవకాయ రుచి చూడు

భలే రుచి భలే రుచి
తినగలరు మైమరచి
తెలుగువారి శాకమిది
రుచులకెల్ల రాజు ఇది!

- బి.వి పట్నాయక్

లెక్క చేయండి

పిల్లలూ, ఇక్కడ ఇచ్చిన బొమ్మలను అంకెలుగా గణించి లెక్కచేశాం. చివరి వరుస సమాధానం మీరు రాబట్టండి చూద్దాం.



జవాబు : 14

నేను గీసిన బొమ్మ



కె.శశాంక్,
10వ తరగతి,
నారాయణ స్కూలు,
కర్నూలు జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

పాటలతో పాఠాలు

పుస్తకాల్లోని పాఠ్యాంశాల కన్నా పాటలంటేనే పిల్లలకు ఆసక్తి ఎక్కువ. ఎక్కువసార్లు చదివినా పాఠాలను సరిగా గుర్తించుకోలేరు. కానీ, ఒక్కసారి విన్న పాటను సంవత్సరాల తరబడి గుర్తుంచుకుని పాడతారు. ఈ సహజ ఆసక్తిని గుర్తించి పాఠాలను పాటల రూపంలో బోధిస్తూ విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంచే ప్రయత్నం చేస్తున్నారు ప్రభుత్వ ఉపాధ్యాయుడు కానేటి రమణ. తరగతి గది బోధనకే పరిమితం కాకుండా పాఠ్యాంశాలతోపాటు విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే అనేక అంశాలను బోధిస్తూ, నేర్పిస్తూ ముందుకు సాగుతున్నారు.

కాకినాడ జిల్లా తుని మండలం తేటగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు కానేటి రమణది కూడా అదే గ్రామం. పదో తరగతి వరకూ తెలుగు బోధించే ఆయన ఆ సబ్జెక్టుకు సంబంధించిన సూత్రాలు, సంధులు, సమాసాలు, పద్యాలు, గద్యాలు, కవులు, రచయితలు తదితర వివరాలను సులభంగా గుర్తుపెట్టుకునేలా పాటల రూపంలో బోధిస్తున్నారు. చిత్రలేఖనం, పాటలు, పద్యాలు పాడటం, నృత్యాలు చేయటం, కథలు చెప్పించటం, సూత్రాలు సులభ పద్ధతుల్లో తెలిసేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. శారీరక, మానసిక ఉల్లాసానికి ఆటలు ఆడించటం, ఒత్తిడి నుంచి విముక్తి పొందటానికి యోగాసనాలు వేయించటం, పాఠశాల ఆవరణలోని ఔషధ మొక్కలతో ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో వివరించటం వంటి బోధనేతర బాధ్యతలూ నిర్వర్తిస్తున్నారు. అదనపు సమయం కేటాయించటం ద్వారా చదువుతో వెనుకబడిన వారిని కూడా ముందు వరుసలో నిలపొచ్చునని ఆచరణలో రుజువు చేస్తున్నారు.

పిల్లలతో పలు కృత్యాలు

రమణ విద్యార్థులతో అనేక కృత్యాలు నిర్వహిస్తున్నారు. కథా పూరణ, వాక్యపూరణ, సంఘటనలు క్రమంలో అమర్చడం, చిత్రాల సహాయంతో కథలు రాయించటం. పద నిర్మాణ క్రీడలు, పద పోరాటాలు, అంత్యాక్షరి, పద ఉచ్చారణ వంటివి అభ్యాసం చేయిస్తున్నారు. పద్య, గేయపఠనం, సంభాషణా పాఠాలను చదివించటానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. నాటకీకకరణ క్రియల్లో పాత్రపోషణ, అభినయం, ఆలోచనలు, ప్రశ్నలకు సమాధానాలు, విషయ విశ్లేషణ, పాఠంలోని ముఖ్యాంశాలు చెప్పించటంలో మెలకువలు నేర్పుతున్నారు. విద్యార్థికి సామాజిక అవహగానతోపాటు పాటుగా ఆచరణాత్మక కృషికి అవకాశం కల్పిస్తున్నారు.

యూట్యూబ్ ఛానల్ 'తెలుగు విందు'

విద్యార్థులకు శాస్త్ర, సాంకేతిక అంశాలు ఎంత ముఖ్యమో భాషా కళలు కూడా అంతే ముఖ్యమని తాను రూపొందించిన 'తెలుగు విందు' యూట్యూబ్ ఛానల్ ద్వారా రమణ వివరిస్తున్నారు. పాఠశాలలో జరిగే సభలు, సమావేశాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలపై వీడియోలు తీయటం, పిల్లలతో న్యూస్ బులిటెన్లు తయారుచేయటం, కవితలు చెప్పించటం, తెలుగు నెలలు, తిథులు, రాశులు, నక్షత్రాలు, రుతువులు వంటి వాటిని పాటగా రచించి పిల్లలకు నేర్పిస్తున్నారు. పాఠశాలకు సెలవు రోజుల్లో విద్యార్థులకు కూచిపూడిలో శిక్షణ ఇప్పిస్తున్నారు. ఇలా శిక్షణ పొందిన కొందరు విద్యార్థులు 'పాడుతా తీయగా' కార్యక్రమంలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.

ఔషధ మొక్కలపై వీడియో

పాఠశాల ఆవరణలో ఉన్న 50 ఔషధ మొక్కలు-వాటి ఉపయోగాల గురించి వీడియోను తయారు చేశారు. ప్రతి మొక్కలో ఉండే ఔషధ విలువలు వాటిని తీసుకోవటం ద్వారా శరీరానికి ఒనకూడే ఆరోగ్యం గురించి వివరించారు. తిప్పతీగ, నేల ఉసిరి, నేరేడు, రావి, జిల్లేడు, గోరింట, మర్రి, పల్లేరు, గరిక, పుట్టమన్ను, ఉమ్మెత్త, మునగ, కొండపిండి, అతిబల, దూసర తీగ, గడ్డి చామంతి, గలిజేరు తదితర ఔషధ మొక్కల గురించి వీడియాల ద్వారా వివరించారు. ఈ బహుముఖ కార్యక్రమాలకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీధర విశాలి, తోటి ఉపాధ్యాయులు కూడా సహకరిస్తున్నారు.

- యడవల్లి శ్రీనివాసరావు

ప్రతిభా నైపుణ్యాల వృద్ధికి కృషి

వివిధ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యం, ఆత్మ విశ్వాసం పెంపొందింపజేస్తున్నా. పాఠశాలలో ప్రతి ఈవెంట్‌కు నాటికలు, నృత్యాలు, ఏకపాత్రాభినయాలు వంటివి చేయిస్తూ ప్రతిభను వెలికితీసే ప్రయత్నం చేస్తున్నాం. మనం రోజూ చూస్తున్న మొక్కలను చాలామంది పనికిరానివి అనుకుంటుంటారు. ప్రతి మొక్కా ఔషధ విలువలు కల్గివుందని తెలియజేయటానికి, పర్యావరణం పట్ల అవగాహన పెంచటానికి ప్రయత్నం చేస్తున్నాను. సామాజిక అంశాలపైనా, ప్రత్యేక దినాలపైనా సుమారు 100 పాటలు రాశాను. విద్యార్థుల చేతా రాయిస్తున్నా. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను చదువుతోపాటుగా కళలవైపు ప్రోత్సహించాలి. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్, బైక్ రిపేరింగ్, సెల్ఫోన్ రిపేరింగ్, టైలరింగ్, మోటర్ రిపేరింగ్ వంటి కోర్సులు నేర్పించాలనే ప్రయత్నంలో ఉన్నా. దీనికి తల్లిదండ్రులు కూడా సహకరించాలి.

- కానేటి రమణ
తెలుగు ఉపాధ్యాయులు, జెడ్పీ ఉన్నత పాఠశాల, తేటగుంట.

ప్రత్యేక హోదా సాధన కోసం

30న గాంధీ విగ్రహాల వద్ద నిరాహార దీక్షలు

- ఫిబ్రవరి 7 నుంచి ఢిల్లీలో నిరసనలు, ధర్నాలు
- ప్రత్యేక హోదా సాధన సమితి రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించే దిశలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఈ నెల 30న అమరవీరుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా మహాత్మాగాంధీ విగ్రహాల వద్ద నిరాహార దీక్షలు, ఫిబ్రవరి 7 నుంచి ఢిల్లీలో నిరసన దీక్షలు, ధర్నాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు విజయవాడలోని ఎంబివికెలో శనివారం ప్రత్యేక హోదా సాధన సమితి ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ నెల 22 నుంచి సాధన సమితి నేతలు ఆరు జిల్లాల్లో పర్యటించి ప్రజలను చైతన్యవంతులను చేయడం, సోషల్ మీడియాతోపాటు బుక్‌లెట్లు పంపిణీ చేయాలని, ప్రధానికి మెయిల్స్ ద్వారా డిమాండ్‌ను తెలియజేయాలని సమావేశం నిర్ణయించింది. ఈ నెల 30 తర్వాత రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించాలని, పార్లమెంటు సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ఎంపిలందరికీ లేఖలు రాయాలని, పార్లమెంటును స్తంభింపజేయాలని కోరాలని, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దారుణ అన్యాయంపై నోరు మెదపని రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై నిరసనలు తెలపాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గల్లీ నుంచి ఢిల్లీ వరకు కలిసొచ్చే అన్ని శక్తులనూ కలుపుకుని పోరాడాలన్నారు. వామపక్షాలతోపాటు యువజన, విద్యార్థి, మహిళా సంఘాలన్నింటినీ కలుపుకుని ముందుకు పోవాలన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రత్యేక హోదా సాధన కోసం తాము ప్రత్యక్షంగా పాల్గొంటామన్నారు. ప్రత్యేక హోదా సాధన సమితి నాయకులు చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. భావి తరాలకు అవసరమైన విభజన హామీలపై అసలు మాట్లాడని, చట్ట సభల్లో పోటీ చేసే ప్రజా ప్రతినిధులను నిలదీయాలన్నారు. జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు వివి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రత్యేక హోదా పేరుతో బ్యాడ్జీలు పెట్టుకోవాలని, ఈ నెల 22 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆరు జిల్లాల్లో పర్యటిస్తామని అన్నారు. మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, వైవి రావు, సీతారాం, మాల్యాద్రి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ మాట్లాడారు. ఆప్ నేతలు ఫణిరాజు, తెలుగు సేన అధ్యక్షులు సత్యారెడ్డి, నవతరం పార్టీ నాయకులు రావు సుబ్రమణ్యం, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి, పోతుల బాలకోటయ్య, లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు ఈశ్వరరావు, సిపిఐ నాయకులు దోనేపూడి శంకర్, ముప్పాళ్ల నాగేశ్వరరావు, రైతు సంఘాల నాయకులు ఈశ్వరయ్య, కేశవరావు, మాజీ ఐఎఎస్ అధికారి బండి శ్రీనివాస్, విద్యార్థి సంఘ నాయకులు రాజేంద్ర, ప్రసన్నకుమార్, బుల్లిరాజ్, బిసి సంఘాలు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పాక్ నటిని పెళ్లి చేసుకున్న షోయబ్

కరాచీ: పాకిస్తాన్ క్రికెటర్ షోయబ్ మాలిక్ మరో వివాహం చేసుకున్నాడు. పాకిస్తాన్ నటి సనా జావేద్‌ను రెండో పెళ్లి చేసుకున్నట్లు శనివారం ట్విటర్‌లో పోస్ట్ చేశాడు. 2010లో భారత టెన్నిస్ క్రీడాకారిణి సానియా మీర్జాను.. పెళ్లి చేసుకున్న మాలిక్ దంపతులకు 2018లో ఓ కుమారుడు జన్మించాడు. ఆ తర్వాత పాకిస్తాన్ నటి సనా జావేద్‌తో షోయబ్ మాలిక్ సన్నిహితంగా ఉన్నట్లు తెలిసి సానియా కొంతకాలంగా దూరంగా ఉంటోంది. తాజాగా షోయబ్ మాలిక్ పాక్ నటి సనా జావేద్‌ను పెళ్లి చేసుకున్నట్లు ప్రకటించడం చర్చనీయాంశ మైంది. ఈ క్రమంలో సానియా మీర్జా 'ఖులా'ను తీసుకున్నట్లు తాజాగా ప్రకటించింది. ఖులా అంటే ఓ ముస్లిం మహిళ భర్తనుంచి విడిపోవడానికి ఎంచుకొనే స్వతంత్ర హక్కు. సానియాతో పెళ్లికి ముందు 2002లో భారత్‌కే చెందిన ఆయేషా సిద్ధిఖీని తొలిసారి పెళ్లి చేసుకున్నట్లు ఆమె స్వయంగా ప్రకటించి వార్తల్లో నిలిచింది.

19 మంది పాలస్తీనియన్ల ఉరి

- ఇజ్రాయిల్ ఘాతుకాన్ని వివరించిన బాధితులు
- మానవ హక్కుల సంఘాల ముందు సాక్ష్యం

మృతదేహాల వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

గాజా : గాజా నగరంలో డిసెంబరు మాసంలో 19మందిని ఇజ్రాయిల్ సైనికులు ఉరి తీశారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మహిళలు, బాలికలు ఎంతమందిని వారి కుటుంబాల నుండి వేరు చేశారో లెక్కే లేదని చెప్పారు. వారిని విచక్షణారహితంగా కొట్టడం, దుస్తులు ఊడదీయడం వంటి అమానుష చర్యలకు పాల్పడేవారని తెలిపారు. ఇజ్రాయిల్ సైనికుల దారుణ చర్యలపై మానవ హక్కుల గ్రూపులు సాక్ష్యాలను సేకరిస్తున్నాయి. ఈ క్రమంలోనే డిసెంబరు 19న ఒక కుటుంబంలో సభ్యులు తాము ఎదుర్కొన్న అకృత్యాలను, దారుణాలను, చూసిన పలు సంఘటనలను గుర్తు చేసుకుంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. ట్యాంకులు, బుల్డోజర్లతో భవనాన్ని చుట్టుముట్టారు, రోజుల తరబడి శతఘ్ని గుళ్ళ, క్షిపణులతో దాడులు జరిగాయి. పరిస్థితి భరించరానిదిగా తయారైందని ఈ ఘర్షణల్లో భర్తను కోల్పోయిన ఉమ్ ఒడాయ్ సలేమ్ తెలిపారు. తమ ఇంటి తలుపులు బాది మరీ లోపలకు వచ్చి తన భర్తను పట్టుకుపోయారని, తామంతా సామాన్య పౌరులమేనని చెప్పినా వారు వినలేదన్నారు. తర్వాత తనని, తన కుమార్తెలను, ఇతర మహిళలను ఒక గదిలో బంధించి, కత్తులు, తుపాకులతో బెదిరిస్తూ బట్టలూడదీయించారని, అమానుషమైన, అవమానకరమైన మాటలతో తమను సోదా చేశారంటూ ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ భవనంలో వారు చంపిన 19మందిలో తన భర్త కూడా ఒకరని ఆమె చెప్పారు. మరణించిన పురుషుల శరీరాల్లో వీపులకు బుల్లెట్లు తగిలిన రంధ్రాలు వీడియో ఫుటేజీలో కనిపిస్తున్నాయి. లండన్ యూనివర్శిటీలో ఇంటర్నేషనల్ లా ప్రొఫెసర్ అయిన విలియం షాబాస్ మాట్లాడుతూ, ఈ ఫుటేజ్ అంతా అంతర్జాతీయ న్యాయ స్థానంలో సాక్ష్యాధారాలుగా ఉపయోగపడుతుందని చెప్పారు. 'వారంతా సామాన్య పౌరులని నిరూపించడం ఇక్కడ ముఖ్యం కాదని, పోరాట యోధులను చివరకు వారు తీవ్రవాదులైనా సరే మూకుమ్మడి ఉరి తీయడమంటే అది యుద్ధ నేరం కిందకు వస్తుందని చెప్పాలనుకుంటున్నానని ఆయన మీడియాతో వ్యాఖ్యానించారు. సాక్ష్యాధారాలన్నింటినీ పకడ్బందీగా అందజేయడంతో సహా ఈ కిరాతకాలకు పాల్పడిన వారి వివరాలను కోర్టుకు సమర్పించడం చాలా అవసరమని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఎవరు ఆయుధాలు ప్రయోగించారు, ఎవరు ఆదేశాలు జారీ చేశారు వంటివన్నీ నిరూపించడమే అసలైన సవాలని అన్నారు.

కుర్రాళ్లు కుమ్మేశారు

- ఆదర్శ్, ఉదయ్ అర్ధసెంచరీలు
- బంగ్లాదేశ్‌పై 84పరుగుల తేడాతో గెలుపు
- అండర్-19 వన్డే ప్రపంచకప్ టోర్నీ

జొహన్నెస్‌బర్గ్: ఐసిసి అండర్-19 వన్డే ప్రపంచకప్‌లో భారత్ సత్తా చాటింది. శనివారం జరిగిన గ్రూప్-ఎ భాగంగా బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి లీగ్ మ్యాచ్‌లో భారత్ 84 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌పై ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన భారత యువ క్రికెటర్లు నిర్ణీత 50 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 251పరుగులు చేయగా.. ఛేదనలో బంగ్లాదేశ్ జట్టు 45.5 ఓవర్లలో 167పరుగులకే కుప్పకూలింది. భారత బౌలర్లు సౌమీ పాండేకు నాలుగు, ముషీర్ ఖాన్‌కు రెండు వికెట్లు దక్కాయి. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత యువ క్రికెటర్లు బ్యాటింగ్‌లో తడబడ్డారు. బంగ్లా బౌలర్ల ధాటికి భారత్ నిర్ణీత 50 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. ఓపెనర్ ఆదర్శ్ సింగ్ (76; 96 బంతుల్లో 6ఫోర్లు), కెప్టెన్ ఉదయ్ సహరన్ (64; 94బంతుల్లో, 4ఫోర్లు) అర్ధసెంచరీలతో ఆదుకున్నారు. వన్ డౌన్‌లో వచ్చిన ముషీర్ ఖాన్(3) విఫలమయ్యాడు. ఈ క్రమంలో ఆదర్శ్-ఉదయ్‌లు మూడో వికెట్‌కు 116 పరుగులు జోడించారు. ఈ క్రమంలో భారత ఇన్నింగ్స్‌కు చౌదరి రిజ్వాన్ మరో షాకిచ్చాడు. ఆదర్శ్‌ను ఔట్ చేయడంతో భారత్ మూడో వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత కొద్దిసేపటికే ఉదయ్ కూడా పెవిలియన్ చేరాడు. లోయరార్డర్‌లో ప్రియాన్షు మోలియా(23), తెలంగాణ వికెట్ కీపర్ అరవెల్లి అవినాష్ రావు (23; 17బంతుల్లో ఫోర్, సిక్సర్), సచిన్ దాస్(26 నాటౌట్)లు మెరుపులు మెరిపించారు. బంగ్లా బౌలర్లు మారూఫ్‌కు ఐదు, చౌదరి, మహపుజుర్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ఛేదనలో భాగంగా బంగ్లా జట్టులో ఆరిఫుల్(41)కి తోడు మహమ్మద్(54) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. వీరిద్దరి నిష్క్రమణ తర్వాత బంగ్లా బ్యాటర్లు పెవీలియన్‌కు క్యూ కట్టారు.

గ్రూప్-బిలో ఇంగ్లండ్, స్కాట్లాండ్ జట్ల మధ్య జరిగిన మరో మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన స్కాట్లాండ్ 49.2ఓవర్లలో 174పరుగులకు ఆలౌట్ కాగా.. ఇంగ్లండ్ జట్టు 26.2ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 178పరుగులు చేసి గెలిచింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ మెక్ కిన్నెకు లభించింది.

గ్రూప్-డిలో పాకిస్తాన్ జట్టు 181పరుగుల తేడాతో ఆఫ్ఘనిస్తాన్‌ను చిత్తుచేసింది. పాక్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 284పరుగులు చేయగా.. ఛేదనలో ఆఫ్ఘనిస్తాన్ 26.2ఓవర్లలో 103పరుగులకే కుప్పకూలింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ షహజాద్ ఖాన్‌కు దక్కింది.

స్కోర్‌బోర్డు..

ఇండియా(అండర్-19) ఇన్నింగ్స్: ఆదర్శ్ సింగ్ (సి)రోహనత్ (బి)చౌదరి 76, కులకర్ణి (సి)రహీమ్ (బి)మారూఫ్ 7, ముషీర్ ఖాన్ (సి)రహమాన్ (బి)మారూఫ్ 3, ఉదయ్ సహరన్ (సి)రోహనత్ 64, ప్రియాన్షు (సి)అమిన్ (బి)మారూఫ్ 23, అవనీశ్ (సి)మహమ్మద్ (బి)మారూఫ్ 23, సచిన్ దాస్ (నాటౌట్) 26, మురుగన్ అభిషేక్ (సి)చౌదరి (బి)మారూఫ్ 4, రాజ్ లింబని (నాటౌట్) 2, అదనం 23. (50 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 251పరుగులు. **వికెట్ల పతనం:** 1/17, 2/31, 3/147, 4/169, 5/202, 6/226, 7/245 **బౌలింగ్:** ఇక్బాల్ హొసైన్ 7-0-34-1, మారూఫ్ 8-1-43-5, చౌదరి 5-0-23-1, రోహనత్ 6-0-40-0, షేక్ పవేజ్ 10-0-39-0, రహమాన్ 10-1-41-1, ఆరిఫుల్ 4-0-21-0

బంగ్లాదేశ్(అండర్-19) ఇన్నింగ్స్: అషిఖిర్ (బి)సౌమీ పాండే 14, జిషన్ అలామ్ (సి)మురుగన్ అభిషేక్ (బి)రాజ్ లిబని 14, చౌదరి (బి)సౌమీ పాండే 0, ఆరిఫుల్ ఇస్లామ్ (సి)అవనీశ్ (బి)ముషీర్ ఖాన్ 41, అహరార్ అమిన్ (ఎల్‌బి)కులకర్ణి 5, మహమ్మద్ (ఎల్‌బి)ముషీర్ ఖాన్ 54, మహ్‌పుజూర్ (సి)ఉదయ్ (బి)ప్రియాన్షు 4, షేక్ జిబోన్ (నాటౌట్) 15, రోహనత్ (రనౌట్)ముషీర్ ఖాన్ 0, ఎండి ఇక్బాల్ (ఎల్‌బి)సౌమీ పాండే, మరుల్ మ్రిదా (బి)సౌమీ పాండే 1. అదనం 19. **వికెట్ల పతనం:** 1/38, 2/39, 3/41, 4/50, 5/127, 6/142, 7/157, 8/157, 9/162, 10/167 **బౌలింగ్:** రాజ్ లింబని 8-0-25-1, నమన్ తివారి 5-0-31-0, సౌమీ పాండే 9.5-1-24-4, అర్షిన్ కులకర్ణి 5-0-19-1, ముషీర్ ఖాన్ 10-1-35-2, మురుగన్ అభిషేక్ 6-0-24-0, ప్రియాన్షు మోలియా 2-0-7-1.

స్వైటెక్, ఓస్టాపెంకో ఔట్..

ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ మహిళల సింగిల్స్‌లో పెను సంచలనం నమోదైంది. టాప్‌సీడ్, నాలుగు గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల విజేత ఇగా స్వైటెక్ అనూ హ్యంగా మూడోరౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. శనివారం జరిగిన మూడోరౌండ్ పోటీలో పోలండ్‌కు చెందిన స్వైటెక్ 6-3, 3-6, 4-6తో అన్‌సీడెడ్, చెక్ రిపబ్లిక్‌కు చెందిన నొస్కోవా చేతిలో ఓడింది. మరో పోటీలో 18వ సీడ్ అజరెంకా(రష్యా) 6-1, 7-5తో 11వ సీడ్, ఒస్టాపెంకో(లాత్వియా)ను ఓడించింది.

ప్రి క్వార్టర్స్‌కు మెద్వదెవ్, అల్కరాజ్..

2వ సీడ్, స్పెయిన్‌కు చెందిన అల్కరాజ్ 3వ సీడ్ మెద్వదెవ్(రష్యా) ప్రి క్వార్టర్స్‌కు చేరారు.మూడోరౌండ్‌లో అల్కరాజ్ 6-1, 6-1, 1-0 షంగ్(చైనా)పై మెద్వదెవ్ 6-3, 6-4, 6-3తో 27వ సీడ్ అగర్ అలియాస్సిమ్(కెనడా) ఓడించారు.

ఫైనల్‌కు చిరాగ్-సాత్విక్

సెమీస్‌లో ఓడిన ప్రణయ్

న్యూఢిల్లీ: ఇండియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ సింగిల్స్‌లో భారత్ పోరాటం ముగియగా.. పురుషుల డబుల్స్‌లో చిరాగ్‌శెట్టి-సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి జంట ఫైనల్లోకి దూసుకెళ్లింది. శనివారం జరిగిన పురుషుల డబుల్స్‌లో చిరాగ్-సాత్విక్ జంట 21-18, 21-14తో మలేషియాకు చెందిన షో-వుయ్-ఆరోన్(మలేషియా)ను చిత్తుచేశారు. ఫైనల్లో కొరియా జంటతో పోటీపడనున్నారు. ఇక పురుషుల సింగిల్స్ రెండో సెమీస్‌లో 8వ సీడ్ ప్రణయ్ 15-21, 5-21తో 6వ సీడ్ షీ-యు(చైనా) చేతిలో వరుససెట్లలో ఓడాడు. రెండో సెమీస్‌లో నరోకాపై లీ-ఛౌక్ యు(చైనా) 21-13, 15-21, 21-19తో గెలిచాడు. ఇక మహిళల సింగిల్స్ ఫైనల్లోకి తైజు-యింగ్(చైనీస్ తైపీ), చెన్-యుఫీ (చైనా) ప్రవేశించారు. 4వ సీడ్ తైజు 21-13, 21-18తో యో-జియా-మిన్(సింగపూర్)ను, 2వ సీడ్ చెన్-యుఫీ 21-13, 21-18తో సహచర క్రీడాకారిణి వాంగ్-జి-యును ఓడించారు.

ఆంధ్రకు ఆధిక్యత

అస్సాంతో రంజీట్రోఫీ మ్యాచ్

డిస్పూర్(అస్సాం): రంజీట్రోఫీ మూడో లీగ్ మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు పట్టు బిగిస్తోంది. అస్సాంతో మురళీధోర్ జులన్ ఔట్‌డోర్ స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో అస్సాంను 160పరుగులకే పరిమితం చేసిన ఆంధ్ర 28పరు గుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యతను సంపాదించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆంధ్ర జట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోయి 147 పరుగులు చేసింది. హనుమ విహారి (48), కెప్టెన్ రికీ బుయ్(52) అర్ధసెంచరీతో రాణించారు.

హైదరాబాద్ గెలుపు..

ప్లేట్ గ్రూప్‌లో హైదరాబాద్ జట్టు ఇన్నింగ్స్ 198పరుగుల తేడాతో సిక్కింపై ఘన విజయం సాధించింది. హైదరాబాద్ జట్టు తొలి ఇన్నింగ్స్ 4వికెట్ల నష్టానికి 463పరుగులు చేయగా.. సిక్కిం జట్టును తొలి ఇన్నింగ్స్‌లో 79పరుగులకు, రెండో ఇన్నింగ్స్‌లో 186పరుగులకు ఆలౌట్ చేసింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68